నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి Rangareddy | శుక్రవారం 20-11-2026 FRIDAY 20-11-2026 | సంపుటి: 15 Volume: 15 | సంచిక: 160 Issue : 160 | పేజీలు : 8 Page's: 8 | వెల: 3/- Rs: 3/-

మంచిమాట

నీ ఆలోచనలోనో ఆచరణలోనో తప్పు ఉంటే- అంతరాత్మ ఒక స్నేహితుడిలా ముందు హెచ్చరిస్తుంది. వినిపించుకోకపోతే ఒక న్యాయమూర్తిలా శిక్షిస్తుంది.

సిద్దిపేట గడ్డపై
అభివృద్ధి శంఖారావం

- కాంగ్రెస్ పార్టీ రాజకీయ సమరభేరి
- రూ.544.11 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డి
- సిద్దిపేట మెడికల్ కాలేజీకి మదన్మోహన్ పేరు పెడతాం
- కేసీఆర్, హరీశ్ రావు, కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు
- 2034 వరకు తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యమేనని ధీమా











సిద్దిపేట జిల్లా ప్రతినిధి / సయ్యద్ జహీర్ / నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్): సిద్దిపేట జిల్లా అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రూ.544.11 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. జిల్లాలో రూ.451.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న నూతన పనులకు శంకుస్థాపనలు చేయగా, రూ.92.98 కోట్లతో ఇప్పటికే పూర్తయిన పనులను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. మరోవైపు సిద్దిపేట వేదికగా రాజకీయంగానూ బీఆర్ఎస్ నాయకత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రాజకీయ విమర్శలు, కీలక ప్రకటనలతో సీఎం పర్యటన సిద్దిపేట జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

విద్యారంగానికి పెద్దపీట.. రూ.400 కోట్లతో రెండు సమీకృత గురుకులాలు..

జిల్లాలో విద్య, రెవెన్యూ, విద్యుత్ రంగాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించింది. దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గాల్లో ఒక్కొటి రూ.200 కోట్ల వ్యయంతో మొత్తం రూ.400 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే ఏడు ప్రభుత్వ పాఠశాలల్లో రూ.15.44 కోట్లతో అదనపు తరగతి గదులు, ఆరు తహసీల్దార్ కార్యాలయాలకు రూ.13.50 కోట్లు, దౌల్తాబాద్ తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు రూ.7.80 కోట్లు, చిన్నకోడూరు తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు రూ.7.50 కోట్లు కేటాయించారు. జనగామ నియోజకవర్గంలో రూ.6.89 కోట్లతో మూడు విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

పూర్తయిన పనులు ప్రారంభం.. ప్రజలకు అందుబాటులోకి కొత్త సదుపాయాలు..

రూ.92.98 కోట్లతో పూర్తయిన అభివృద్ధి పనులను సీఎం ప్రారంభించారు. ఇందులో జిల్లావ్యాప్తంగా రూ.54.67 కోట్లతో నిర్మించిన 14 విద్యుత్ సబ్‌స్టేషన్లు, కొమురవెల్లి మల్లన్న ఆలయంలో రూ.14.35 కోట్లతో నిర్మించిన సత్రం, రూ.12 కోట్లతో నిర్మించిన భక్తుల క్యూ కాంప్లెక్స్ ఉన్నాయి. అదేవిధంగా రూ.6.50 కోట్లతో నిర్మించిన 53 గ్రామ కమ్యూనిటీ భవనాలు, రాయపోల్ మండలంలో రూ.3.87 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ భవనం, గజ్వేల్‌లో రూ.1.59 కోట్లతో నిర్మించిన విద్యుత్ డివిజన్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు.

సిద్దిపేట మెడికల్ కాలేజీకి మదన్మోహన్ పేరు

సిద్దిపేట పర్యటనలో ముఖ్యమంత్రి చేసిన కీలక ప్రకటనల్లో మెడికల్ కాలేజీకి మదన్మోహన్ పేరు పెట్టాలన్న నిర్ణయం ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, సిద్దిపేట గడ్డ నుంచి తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటిన స్వర్గీయ మదన్మోహన్ సేవలను ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. ఆయన పేరును చరిత్రలో నిలిచేలా సిద్దిపేట మెడికల్ కాలేజీకి మదన్మోహన్ పేరు పెడుతూ త్వరలోనే అధికారిక ఆదేశాలు జారీ చేస్తామని ప్రకటించారు. సిద్దిపేట అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం సుమారు రూ.550 కోట్ల నిధులు కేటాయించిందని పేర్కొన్న సీఎం, ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

సిద్దిపేట గడ్డ.. కాంగ్రెస్ అడ్డా.. సీఎం రేవంత్ రెడ్డి..

అభివృద్ధి కార్యక్రమాల అనంతరం పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తాలో గల ఇందిరా గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దాదాపు రెండు కిలోమీటర్ల మేర పాదయాత్రగా బహిరంగ సభా ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో రాజకీయ ప్రత్యర్థులపై తీవ్ర విమర్శలు గుప్పించారు. నేటి నుంచి సిద్దిపేట గడ్డ కాంగ్రెస్ అడ్డాగా మారిందని, పార్టీ కార్యకర్తలు తమ సత్తా చాటారని అన్నారు. గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని పలు ఆరోపణలు చేశారు. హరీశ్ రావుకు రాజకీయంగా అవకాశాలు కల్పించిన నాయకుల కుటుంబాల పరిస్థితిని ప్రస్తావిస్తూ, నేడు వారికి తగిన గుర్తింపు, గౌరవం దక్కడం లేదని విమర్శించారు.

ఫామ్‌హౌస్‌లు, ఆస్తులపై ప్రశ్నలు

కేసీఆర్, హరీశ్ రావు కుటుంబాలకు వేల కోట్ల ఆస్తులు, రంగనాయక్ సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాంతాల్లో వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయని సీఎం ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన యువతను గుర్తు చేస్తూ, ఉద్యమ ఫలితాలు ఒకే కుటుంబానికి చెందిన వారికి పదవులు కట్టబెట్టడానికి ఉపయోగపడ్డాయని ఆరోపించారు.

కాళేశ్వరం నుంచి కృష్ణా జలాల వరకు.. బీఆర్ఎస్‌పై విమర్శల వర్షం..

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పన్నుల రూపంలో వచ్చిన ఆదాయం, ప్రాజెక్టుల పేరుతో చేసిన అప్పులపై ముఖ్యమంత్రి ప్రశ్నలు సంధించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగాయని, ప్రజాధనం దుర్వినియోగమైందని ఆరోపించారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను గత ప్రభుత్వం తాకట్టు పెట్టిందని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పదేళ్ల పాటు నిర్లక్ష్యం చేశారని, ఏపీ ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ ప్రభుత్వం అనుసరించిన వైఖరిపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బతుకమ్మ చీరల కొనుగోళ్లలోనూ కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు.

అసెంబ్లీకి రావాలి.. ప్రజా సమస్యలపై చర్చించాలి..

మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోవడాన్ని రేవంత్ రెడ్డి తప్పుబట్టారు. ప్రజా సమస్యలు, సాగునీరు, భూములు, మద్యం విధానం తదితర అంశాలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. కేటీఆర్‌పై కూడా విమర్శలు చేస్తూ ఇసుక వ్యవహారాలు, కుటుంబ రాజకీయాల అంశాలను ప్రస్తావించారు. ఇవన్నీ సభలో సీఎం చేసిన రాజకీయ ఆరోపణలుగా నిలిచాయి.

2034 వరకు ఇందిరమ్మ రాజ్యమే

తమ ప్రభుత్వం గతంలో ఎన్టీఆర్, వైఎస్ఆర్, కేసీఆర్ ప్రభుత్వాలు ప్రారంభించిన సంక్షేమ పథకాలను నిలిపి వేయలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వాటికి అదనంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వంట గ్యాస్ సబ్సిడీ, సన్న బియ్యం వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. 2029 ఎన్నికల్లోనూ కాంగ్రెస్ విజయం సాధించి, 2034 వరకు తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యాన్ని కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేట ప్రజలు కోరుకున్న నాయకుడికే భవిష్యత్తులో ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని, మీరు ఎన్నుకున్న ఆ ఎమ్మెల్యేను మంత్రిని చేస్తామని, ఆ నాయకుడిని గెలిపించే బాధ్యత ప్రజలదేనని పేర్కొన్నారు.

భారీగా పాల్గొన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు గడ్డం వినోద్ వెంకటస్వామి, మేడిపల్లి సత్యం, నవీన్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి, పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, అశేష ప్రజానీకం పాల్గొన్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.. పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు.. మరోవైపు రాజకీయ విమర్శలు, భవిష్యత్తు రాజకీయాలపై ప్రకటనలు.. ఇలా సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటన అభివృద్ధి, రాజకీయాలకు వేదికగా నిలిచింది.

పీచర గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



వేలేరు, నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్) : హనుమకొండ జిల్లా వేలేరు మండలం పీచర గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ మరిజే అనిత--నర్సింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి, ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని సూచించారు.రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుడికందుల ప్రశాంత్, వార్డు సభ్యులు గుడికందుల రాకేష్, ఎపిఎం అనిత, సీసీ సతీష్, మహిళా సంఘాల సీఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భారత ప్రజాస్వామ్యం
'పవిత్రమైనది'

న్యూ ఢిల్లీ : భారత ప్రజాస్వామ్యంపై నమ్మకం కోల్పోకుండా, ఎన్నికల్లో ఎదురయ్యే సవాళ్లను భరిస్తూ పోరాటం కొనసాగిస్తామని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థలో లోపాలు ఉన్నా యంటూ ప్రతిపక్షాలు పోటీకి దూరమైతే ప్రజాస్వామ్యానికి ముగింపు పలికినట్లేనని చెప్పారు. రెండు రోజుల పర్యట నలో భాగంగా అమెరికాకు వెళ్లిన రాహుల్ గాంధీ, అమెరికాలోని చికాగో విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మేరకు మిగతా 2లో...

నా పేరు వాడితే మైలేజ్.. అందుకే కొందరు
నాపై విమర్శలు చేస్తున్నారు

- తెలంగాణ అగ్నిమాపక శాఖ, ఎస్‌పీఎఫ్ డీజీగా బాధ్యతలు చేపట్టిన వీసీ సజ్జనార్
- హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలోని ప్రధాన కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ
- ఆధారాలు లేకుండా మాట్లాడేవారు చట్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిక



హైదరాబాద్: సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ గురువారం తెలంగాణ అగ్ని మాపక, విపత్తు స్పందన, అత్యవసర సేవల విభాగం డైరె క్టర్ జనరల్ (డీజీ)గా బాధ్యతలు స్వీకరించారు. దీనితో పాటు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) డీజీగా కూడా ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. మిగతా 2లో...

రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు..
రెన్యువల్ సీఎం



హైదరాబాద్, నవంబర్ 19: బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ప్రజల ఆకాంక్ష అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. (గురువారం) భూపాలపల్లి నియోజకవర్గం నుంచి కేటీఆర్ సమక్షంలో పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనపై కేసీఆర్ మాటలే నిజమవుతున్నాయన్నారు. ఓట్ల కోసం తామెప్పుడూ అబద్ధాలు చెప్పలేదన్నారు. కాంగ్రెస్‌ను వాళ్ల ఎమ్మెల్యేలే తిడుతున్నారని.. అవినీతి ప్రభుత్వమని వాళ్లే చెప్తున్నారని తెలిపారు. తెలం గాణ వచ్చినప్పుడు ఐదు మెడికల్ కాలేజీలు ఉండేవని.. కేసీఆర్ హయాంలో 32 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసినట్లు చెప్పుకొచ్చారు.ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క యాక్టింగ్‌లో కమలహాసన్‌ను మించిపోయారంటూ మాజీ మంత్రి ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తానంటూ భట్టి విక్రమార్క అఫిడవిట్‌తో హనుమాన్ గుడిలో ప్రమాణం చేశారన్నారు. క్రెడిట్ కార్డు లాంటిది భద్రంగా పెట్టుకోవాలని.. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. మూడేళ్లు గడిచినా ఆరు గ్యారంటీలను అమలు చేయలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ పార్టీకి కాంగ్రెస్, బీజేపీ బానిసలంటూ దుయ్యబట్టారు. 'ఢిల్లీ వాళ్లు రాగానే సీఎం గజగజ మిగతా 2లో...

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

సంపాదకీయం

చైనా ఆధిపత్యంపై క్వాడ్ ఆందోళన

● ఇండో-పసిఫిక్‌లో వ్యూహాత్మక సమతుల్యతకు ప్రాధాన్యం.. పరస్పర సహకారమే కీలకం



ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థల్లో చైనా తన ప్రభావాన్ని విస్తరిస్తున్న నేపథ్యంలో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాలతో కూడిన క్వాడ్ కూటమి ఆందోళన చెందుతోంది. వాణిజ్యం, సాంకేతిక రంగం, సముద్ర మార్గాలు, కీలక ఖనిజాలు, సరఫరా వ్యవస్థలపై చైనా పెంచుకుంటున్న ఆధిపత్యం ఇతర దేశాలకు సవాలుగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛ, భద్రత, స్థిరత్వాన్ని కాపాడటం క్వాడ్ దేశాల ప్రధాన లక్ష్యంగా మారింది.చైనా ఆర్థిక బలం, సైనిక సామర్థ్యం, సాంకేతిక పురోగతితో అంతర్జాతీయ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా సముద్ర వాణిజ్య మార్గాలపై ప్రభావం పెంచుకోవడం, అరుదైన ఖనిజాల సరఫరాపై నియంత్రణ, సాంకేతిక రంగాల్లో ఆధిపత్యం సాధించడం వంటి అంశాలు ప్రపంచ దేశాల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఒక్క దేశంపై అధికంగా ఆధారపడే పరిస్థితులు ఏర్పడితే ఆర్థిక, వ్యూహాత్మక పరంగా ఇతర దేశాలకు ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. అందుకే ప్రత్యామ్నాయ సరఫరా వ్యవస్థల ఏర్పాటుపై క్వాడ్ దేశాలు దృష్టి సారిస్తున్నాయి.భారత్‌కు ఈ పరిణామాలు అత్యంత కీలకమైనవి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో సముద్ర భద్రత, వాణిజ్య ప్రయోజనాలు, సరిహద్దు భద్రత వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. క్వాడ్ భాగస్వామ్యం ద్వారా భారత్ తన వ్యూహాత్మక సంబంధాలను విస్తరించుకోవడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, రక్షణ రంగం, పెట్టుబడులు, కీలక వనరుల సరఫరాలో సహకారాన్ని పెంపొందించుకోవచ్చు. అయితే ఏ ఒక్క కూటమిపై పూర్తిగా ఆధారపడకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కొనసాగించడం కూడా భారత్‌కు అవసరం.క్వాడ్ కూటమి కేవలం చైనాను అడ్డుకోవడానికే పరిమితం కాకుండా, ప్రాంతీయ దేశాల అభివృద్ధికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలి. మౌలిక సదుపాయాల కల్పన, సముద్ర వాణిజ్య భద్రత, విపత్తుల నిర్వహణ, సాంకేతిక సహకారం, ఆరోగ్య రంగం, ఇంధన భద్రత వంటి అంశాల్లో భాగస్వామ్యం పెంచుకోవాలి. చిన్న, అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక, సాంకేతిక సహకారం అందించడం ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో విశ్వసనీయతను పెంచుకోవచ్చు.అదే సమయంలో చైనాతో సంబంధాలను పూర్తిగా దెబ్బతీసుకునే విధంగా వ్యవహరించడం కూడా ప్రయోజనకరం కాదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చైనా కీలక భాగస్వామిగా ఉన్నందున పోటీతో పాటు దౌత్య సంబంధాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. ఘర్షణలు పెరిగితే వాణిజ్యం, పెట్టుబడులు, ప్రపంచ సరఫరా వ్యవస్థలు దెబ్బతినే ప్రమాదం ఉంది. అందువల్ల క్వాడ్ దేశాలు వ్యూహాత్మక అప్రమత్తతతో పాటు సంయమనం పాటించాలి.చైనా ఆధిపత్యంపై ఆందోళన వ్యక్తం చేయడం మాత్రమే కాకుండా, ఆ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా బలమైన ఆర్థిక, సాంకేతిక, వాణిజ్య వ్యవస్థలను నిర్మించుకోవడం క్వాడ్ దేశాల ముందున్న అసలు సవాలు. పరస్పర విశ్వాసం, సమన్వయం, దీర్ఘకాలిక కార్యాచరణతో ముందుకు సాగితేనే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సమతుల్యత సాధ్యమవుతుంది. కూటమి ఐక్యత, ఆచరణాత్మక నిర్ణయాలే భవిష్యత్తులో దాని ప్రభావాన్ని నిర్ణయిస్తాయి.

ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు బిర్సా ముండా

- జల్, జంగల్, జమీన్ కోసం జీవితాంతం పోరాటం.. గిరిజన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు

భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో గిరిజన వీరుల త్యాగాలు, పోరాటాలు చిరస్మరణీయమైనవి. బ్రిటిష్ పాలకుల దోపిడీ, అణచివేత, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా గిరిజన సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చి పోరాటానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు భగవాన్ బిర్సా ముండా. స్వల్ప జీవితకాలంలోనే అసాధారణమైన పోరాట పటిమను ప్రదర్శించి, గిరిజన హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం ఉద్యమించిన ఆయన చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. నవంబర్ 15న ఆయన జయంతిని జనజాతీయ గౌరవ దివస్‌గా నిర్వహించడం గిరిజన వీరుల త్యాగాలను స్మరించుకోవడానికి గొప్ప అవకాశం.1875 నవంబర్ 15న ప్రస్తుత జార్ఖండ్ రాష్ట్రంలోని ఉలిహాతు గ్రామంలో బిర్సా ముండా జన్మించారు. చిన్నతనం నుంచే గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరగా గమనించారు. అడవులపై ఆధారపడి జీవించే గిరిజనుల సంప్రదాయ హక్కులను బ్రిటిష్ పాలకులు, స్థానిక భూస్వాములు, వడ్డీ వ్యాపారులు కాలరాస్తున్న పరిస్థితులు ఆయనను కలచివేశాయి. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూముల నుంచి గిరిజనులను వెళ్లగొట్టడం, అడవులపై ఆంక్షలు విధించడం, వెట్టిచాకిరీ చేయించడం వంటి దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ఆయన గళమెత్తారు. గిరిజనుల జీవనాధారమైన భూమి, అడవి, నీటి వనరులను కాపాడుకోవడమే తన జీవిత లక్ష్యంగా చేసుకున్నారు.బిర్సా ముండా పోరాటం కేవలం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమం మాత్రమే కాదు. అది గిరిజన సమాజ ఉనికి, సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు జరిగిన మహత్తర పోరాటం. గిరిజన ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ ఐక్యత, సంఘటిత శక్తి ప్రాధాన్యతను వివరించారు. మూఢనమ్మకాలు, సామాజిక దురాచారాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. తమ హక్కుల కోసం తామే పోరాడాలని ప్రజల్లో ధైర్యాన్ని నింపారు. ఆయన పిలుపుతో గిరిజన ప్రాంతాల్లో కొత్త చైతన్యం వెల్లివిరిసింది.1899లో బిర్సా ముండా నాయకత్వంలో ప్రారంభమైన ఉల్గులాన్ ఉద్యమం బ్రిటిష్ పాలకులకు గట్టి సవాలుగా మారింది. ఉల్గులాన్ అంటే మహా తిరుగుబాటు. ఈ ఉద్యమం ద్వారా గిరిజనుల భూములను ఆక్రమించుకున్న దోపిడీ శక్తులకు, బ్రిటిష్ పాలనా వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం సాగించారు. గిరిజనుల సంప్రదాయ భూ హక్కులను పునరుద్ధరించాలని, అన్యాయపు పన్నులు, వెట్టిచాకిరీ విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

(మొదటి పేజీ తరువాయి)

ఇండియన్ రోడ్

ప్రతిపాదనలను ఆయన కేంద్రం ముందు ఉంచారు.అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... మంత్రి కోమటిరెడ్డి అందించిన ప్రాజెక్టుల జాబితాను ప్రస్తావిస్తూ సరదాగా చేసిన వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి. సీఎం మాట్లాడుతూ.. “నా సహచర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మన రాష్ట్ర అవసరాల పెద్ద జాబితానే మీకు ఇచ్చారు. నేను వాటిని మళ్లీ రిపీట్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే కోమటిరెడ్డి గారు మీ శ్రేయోభిలాషి, మీ అనుచరుడు, మీ వీరాభిమాని. ఆయనే అన్నీ చూసుకుంటారు. వాటి గురించి నేను పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరమే లేదు” అని వ్యాఖ్యానించారు. దీంతో గడ్కరీతో సహా సభలోని వారంతా నవ్వుల్లో మునిగిపోయారు.రహదారుల అభివృద్ధి ద్వారానే ప్రాంతీయ ప్రగతి సాధ్యమవుతుందని, రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ముందుకు సాగాలని సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నాలుగు రోజుల పాటు సాగే ఈ సదస్సు నవంబర్ 22 వరకు కొనసాగనుంది.హైదరాబాద్, నవంబరు 19 : ఇండియన్ రోడ్ నెట్‌వర్క్ ప్రపంచంలోనే నంబర్‌వన్ అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వ్యాఖ్యానించారు. ఇండియన్ రోడ్ నెట్‌వర్క్ ప్రపంచంలోనే నంబర్‌వన్ స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధికి టెక్నాలజీ ఎంతో అవసరమని తెలిపారు. టెక్నాలజీని ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేసుకోవాలని చెప్పుకొచ్చారు. ప్రపంచంలోని విజయవంతమైన మోడల్స్ అధ్యయనం చేయాల్సి వచ్చిందని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. (గురువారం) 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సమావేశాన్ని కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రోడ్ల అభివృద్ధిలో కొత్త టెక్నాలజీపై ఇరువురు నేతలు చర్చించారు. రెండేళ్లలో రూ.93 వేల కోట్లతో రోడ్ల నిర్మాణమే టార్గెట్‌గా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకుంది.ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి) ప్రసంగించారు. అభివృద్ధి మూలం మంచి రోడ్లు అని తెలిపారు. తో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. తెలంగాణను మూడు రీజియన్లగా అభివృద్ధి చేశామని వివరించారు. సిటీ నుంచి మారుమూల గ్రామాలకు రోడ్ల కనెక్టివిటీ పెంచుతున్నామని వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా అత్యాధునిక ఆస్పత్రులను నిర్మిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

‘క్రమశిక్షణ ముందు

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది కేసీఆర్ అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు ఎన్ని డ్రామాలు చేసినా ప్రయోజనం శూన్యమని.. నీటి విషయంలో రాజీ ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ వాటా విషయంలో కాంప్రమైజ్ ఉండదని సీఎం రేవంత్ పలుమార్లు చెప్పారని గుర్తుచేశారు. నాగార్జున సాగర్ నుంచి నీళ్లు తరలివెళ్లకుండా అడ్డుకుంది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని తెలిపారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడానికి అభ్యంతరం లేదని చెప్పింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు.డ్యామ్ మీద కేంద్ర బలగాలు, ఖ=వీదీ నియంత్రణ కేంద్రం చేతిలో ఉన్నాయని.. అయినా కేంద్రాన్ని ఒక్కమాట అనకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రమే బద్నాం చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ మండిపడ్డారు. దక్షిణ తెలంగాణకు వరప్రదాయిని అయిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను పదేళ్లు పక్కన పెట్టారని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డికి పదేళ్లలో జాతీయ హోదా తేలేకపోయారని.. పదేళ్లు కృష్ణా బేసిన్‌ను నిర్లక్ష్యం చేశారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పేరుతో సుమారు రూ.1.84 లక్షల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసిందన్నారు. గత ప్రభుత్వం.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్ సాగర్, ఆర్డీఎస్ ఆధునీకరణ, డిండి వంటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇచ్చుంటే రాష్ట్రంలో సాగునీటి విస్తీర్ణం పెరిగేదని చెప్పుకొచ్చారు.కృష్ణా జలాల విషయంలో గత ప్రభుత్వం అన్యాయం చేసిందని మహేశ్ ఆరోపించారు. నాడు 36 శాతం చాలని కేసీఆర్ అంగీకరించారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 70 శాతం వాటా కోసం పోరాడుతోందని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో ఏపీ 4.464 టీఎంసీల కృష్ణా జలాలను వినియోగించుకుంటే, తెలంగాణకు దక్కింది కేవలం 1,993 టీఎంసీలే అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లోపభూయిష్టంగా కట్టారని.. నేషనల్ డ్యామ్ అథారిటీ, జాతీయ స్థాయి నిపుణులు సర్టిఫై చేశారని తెలిపారు. నెహ్రూ హయంలో కట్టిన ప్రాజెక్టులు దేవాలయాలని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ చౌకబారు ప్రకటనల వల్ల ప్రయోజనం లేదని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

భారత ప్రజాస్వామ్యం

మాట్లాడారు.“ఎన్నికల వ్యవస్థలో లోపాలు ఉన్నాయన్న ఆరోపణలతో ఎన్నికలను బహిష్కరిస్తే భారత ప్రజాస్వామ్యం అంతమవుతుంది. కానీ, కాంగ్రెస్ పార్టీకి అలాంటి ఉద్దేశం లేదు. ప్రజాస్వామ్యంలో సమస్య ఉందని నేను చెప్పాలంటే నా దగ్గర 100, 200, 300 శాతం కచ్చితమైన ఆధారాలు ఉండాలి, లేకపోతే అలా మాట్లాడటం చాలా కష్టం. ఒకవేళ మేం మా పార్టీ కార్యకర్తలతో ‘సరే, మీరు ఎన్నికల్లో పాల్గొనకండి’ అని చెబితే ఏమవుతుంది? ఎన్నికల్లో మేం పోటీ చేయకూడదని నిర్ణయించుకుంటే, ఆ క్షణమే భారత ప్రజాస్వామ్యం అంతమైపోతుంది. కానీ, భారత ప్రజాస్వామ్య వ్యవస్థను అంతం చేయాలని మేం కోరుకోవడం లేదు. కాబట్టి, ప్రస్తుతం ఏం జరుగుతోందో ప్రజలకు వివరించడం, వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైందని భారత ప్రజలు గ్రహించే వరకు ఎదురయ్యే ఓటములను భరించడమే మా వ్యూహం.”– రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతప్రజాస్వామ్య హక్కులను మోదీ ప్రభుత్వం దెబ్బతీస్తోంది: జైరాం రమేశ్‌మరోవైపు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం పౌరుల ప్రజాస్వామ్య హక్కులను దెబ్బతీస్తోందని, ప్రజల పట్ల జవాబుదారీతనాన్ని బలహీనపరుస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్ల శాఖ ఇన్‌ఛార్జి జైరాం రమేశ్ గురువారం ఆరోపించారు. పెద్ద నోట్ల రద్దును ‘ఓటుబందీ’గా అభివర్ణించారు. ఈ మేరకు ఆయన మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, గురువారం ఎక్స్?పోస్టులో పేర్కొన్నారు.”మొదట, పెద్ద నోట్ల రద్దు సామాన్యుల ఉద్యోగాలను దెబ్బతీశాయి. ఇప్పుడు ఓటుబందీ వారి ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేసింది. పెద్ద నోట్ల రద్దు, ఓటుబందీ రెండూ ఒకే నాణేనికి రెండు వైపులాంటివి. అప్పట్లో అధికారంలో ఉన్నవారి అహంకారం ప్రజల సంపాదనను, జీవనోపాధిని దెబ్బతీసింది. ఇప్పుడు అది వారి ఓట్లను, గొంతును దెబ్బతీస్తోంది.”– జైరాం రమేశ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిఅతిపెద్ద ఆయుధం వారి ఓటు మాత్రమే!అప్పట్లో అధికారంలో ఉన్నవారు ప్రజల సంపాదనను, జీవనోపాధులను దెబ్బతీసిందని, కానీ ఇప్పుడు ఓట్లను, వారి గొంతుకను దెబ్బతీస్తోందని జైరాం రమేశ్? ఆరోపించారు. “ఓట్ల దొంగతనం అనేది కేవలం ఎన్నికల అక్రమాలకు సంబంధించిన విషయం మాత్రమే కాదు. ఇది ప్రధానమంత్రి, హోం మంత్రి కుమ్మక్కుతో ప్రజల హక్కులపై, వారి గొంతుకపై జరుగుతున్న అతిపెద్ద దాడి. ప్రజాస్వామ్యంలో, పేదలు, కార్మికులు, రైతులు, అణగారిన, సామాజికంగా వెనుకబడిన వర్గాలు, యువత, మధ్యతరగతి ఇలా ఎంతోమంది ప్రజలు తమ గొంతుకను వినిపించడానికి ఉన్న అతిపెద్ద ఆయుధం వారి ఓటు. కాబట్టి, దాని ద్వారానే ప్రభుత్వాలు ప్రజల మాట వినేలా, తమ సమస్యల గురించి పట్టించుకునేలా, ఎన్నికల సమయంలో ఆ పర్యవసానాలను ఎదుర్కొనేలా చేస్తుంది” అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.సామాన్య పౌరుల సమస్యల కంటే కార్పొరేట్ ప్రయోజనాలకే మోదీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని జైరాం రమేశ్ ఆరోపించారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, గ్రామీణ ఉపాధి హామీలను ప్రభావితం చేసే మార్పులు ప్రజల కష్టాలను మరింత పెంచాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల మధ్యతరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందుల భారాన్ని మోస్తూనే ఉన్నారని ఆయన ఆరోపించారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలు ప్రజల పొదుపుపై ??ప్రభావం చూపాయని, నిరుద్యోగం యువత భవిష్యత్తును ప్రమాదంలో పడేసిందని, గ్రామీణ ఉపాధి హామీ వ్యవస్థలో మార్పులు కార్మికుల ఉపాధి హక్కును ప్రభావితం చేశాయని ఆరోపించారు.

నా పేరు వాడితే మైలేజ్..

హైదరాబాద్ నానక్‌రామ్‌గూడ లోని శాఖ ప్రధాన కార్యాల యంలో ఆయన లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సజ్జనార్, తనపై వస్తున్న ఆరోపణలపై ఘాటుగా స్పందించారు. కొంత మంది తమ ఉనికి కోసమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తన పేరు వాడితే మైలేజ్ వస్తుందనే ఉద్దేశంతోనే కొందరు చూస్తున్నారని, ఎలాంటి ఆధారాలు లేకుండా తనపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వారు కచ్చితంగా చట్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. వీటన్నింటికీ సమయమే సమాధానం చెబుతుందని, దీనికోసం తాను రోడ్డెక్కి మాట్లాడాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు.తన కెరీర్ గురించి ప్రస్తావిస్తూ... 26 ఏళ్ల సర్వీసులో తనకు ఇప్పటికే 20 సార్లు బదిలీలు అయ్యాయని సజ్జనార్ గుర్తుచేశారు. ప్రభుత్వం ఏ పోస్టింగ్ ఇచ్చినా తన వంతుగా బాధ్యతాయుతంగా, అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన శాఖాపరమైన అంశాలపై సమీక్షించారు. అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర సహాయక చర్యలు, భద్రతా నిబంధనల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు..

వణుకుతారు. ప్రియాంక గాంధీ రాగానే బాడీ గార్డ్‌లాగా పక్కకు వెళ్తారు. రాహుల్ గాంధీ హైదరాబాద్‌లో బండి ఎక్కి వెళ్తుంటే.. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, మంత్రి వివేక్ వెంకటస్వామి యువత లెక్క వెనక ఉరుకుతున్నారు. అమిత్ షా కాళ్లను రామచందర్‌రావు మొక్కుతున్నారు. ఆయన ఏమన్నా దేవుడా కాళ్లు మొక్కటానికి’ అంటూ ఫైర్ అయ్యారు.మేడిగడ్డను కాంగ్రెస్ వాళ్లే బాంబులతో పేల్చేశారని కేటీఆర్ ఆరోపించారు. పోలీసులకు ఇంజినీర్లు ఫిర్యాదు కూడా చేశారన్నారు. మూడేళ్ల నుంచి రెండు పిల్లర్లు రిపేర్ చేయలేకపోతున్నారని మండిపడ్డారు. వరద వచ్చి మొత్తం మేడిగడ్డ కొట్టుకుపోవాలని కుట్ర చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. రూ.400 కోట్లతో పూర్తయ్యే మేడిగడ్డ రిపేర్ల కోసం.. రూ.4 వేల కోట్లు ఖర్చు చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. మూడేళ్లలో 4.70 లక్షల పెన్షన్లు తొలగించారన్నారు. ఇప్పుడు కొత్తగా 4.65 లక్షల పెన్షన్లు ఇస్తున్నారని.. కొత్త పెన్షన్లపై కాంగ్రెస్‌వి డ్రామాలు అంటూ కేటీఆర్ తీవ్ర పదజాలంలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

‘ఇండియా ఫస్ట్’ ప్రాతిపదికగా

మనం లైసెన్స్ కోటారాజ్‌ను చూశాం. జాతీయీకరణ విఫలప్రయోగాన్ని కూడా చూశాం. ఆ తర్వాత 21వ శతాబ్దంలో దేశ ఆర్థికవ్యవస్థను ‘ఫ్రెజైల్ ఫైవ్’లో లెక్కించే సమయం కూడా వచ్చింది. కానీ గత 12ఏళ్లలో దేశప్రజలు, మీరందరూ ఎంతో కష్టపడ్డారు. యువత, రైతులు, శ్రామిక సోదరసోదరీమణులు, పారిశ్రామిక రంగానికి చెందిన మీ సహచరులందరూ గత పరిస్థితులను మార్చారు. నేడు దేశంలో ప్రగతి అత్యంత వేగంగా ఉంది. అదే సమయంలో పేదరికం నుంచి బయటపడే వేగం కూడా అద్భుతంగా ఉంది.”: గడిచిన 12 సంవత్సరాల్లో దాదాపు 50 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని ప్రధాని మోదీ తెలిపారు. ప్రపంచ బ్యాంక్ నివేదిక తాజా గణాంకాలను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత మండపం వేదికగా జరుగుతున్న ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) వందేళ్ల వేడుకల్లో పాల్గొన్న ప్రధాని.. దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రసంగించారు. పలు విషయాలను ఆయన వెల్లడించారు. 12 ఏళ్లుగా భారత్ ఆర్థిక అభివృద్ధిలో పరుగులు పెడుతోందని చెప్పారు. గతంలో ఫ్రాగిల్ ఫైవ్ (బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థలు)లో ఉన్న దేశం ఇప్పుడు పురోగతి సాధిస్తోందని అన్నారు.‘వందేళ్లుగా భారత్ ఎకానమీలో చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. లైసెన్స్ కోటా రాజ్, విఫలమైన జాతీయీకరణ.. ఇలా అనేక దశలను ఆర్థిక వ్యవస్థ దాటింది. 21వ శతాబ్దిలో ఫ్రాగిల్ ఫైవ్ జాబితాలోనూ ఉంది. అయితే ఈ వ్యవస్థ బలోపేతానికి దేశ యువత, రైతులు, శ్రామికులు అందరూ కృషి చేశారు. పారిశ్రామిక వేత్తలూ ఇందుకోసం శ్రమించారు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థ పురోగతి సాధిస్తోంది’ అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఫిక్కీ శతాబ్ది వేడుకలువచ్చే ఏడాది ఏప్రిల్ 27న ఫిక్కీ వందేళ్లు పూర్తి చేసుకోనుంది. ఈ సందర్భంగా భారత మండపంలో శతాబ్ది వేడుకలను నిర్వహించారు. ఇన్ని సంవత్సరాలూ ఫిక్కీ చేసిన కృషిని ప్రధాని మోదీ అభినందించారు. దశాబ్దాలుగా మారుతున్న కాలానికి అనుగుణంగా సర్దుకుపోతూ, భారతదేశ ఆర్థిక ప్రయాణానికి ఆ సంస్థ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. కాగా ఫిక్కీ 1927లో ప్రారంభమైంది.

మూడు ప్రాంతాల ప్రణాళికలే

నిర్వహించారు. ఇప్పటివరకు గుర్తించిన పెట్టుబడులను క్షేత్రస్థాయిలో వాస్తవరూపంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కేవలం పరిశ్రమల రాక, పెట్టుబడుల ఆకర్షణ మాత్రమే అభివృద్ధి కాదని, వాటి ద్వారా ప్రజల ఆదాయాలు పెరిగి జీవన ప్రమాణాలు మెరుగుపడటమే అసలైన పురోగతి అని ఆయన పేర్కొన్నారు. తలసరి ఆదాయాన్ని పెంచేలా అధికార యంత్రాంగం పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.

సైబరాబాద్ తరహాలో విశాఖ బే-టెక్ సిటీ

విశాఖ ఎకనమిక్ రీజియన్ పరిధిలో యాంకర్ ప్రాజెక్టుగా చేపడుతున్న ప్రాంతానికి ‘విశాఖ బే-టెక్ సిటీ’గా నామకరణం చేశారు. గతంలో హైదరాబాద్‌లో సైబరాబాద్‌ను నిర్మించిన విధం గానే, విశాఖకు అనుబంధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో బే-టెక్ సిటీని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నగర మేయర్‌కు వీఈఆర్ స్టీరింగ్ కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. ఈ రీజియన్‌లో 167 ప్రాజెక్టులకు గానూ ఇప్పటికే 64 ప్రాజెక్టులు అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు.

విజయనగరం, అనకాపల్లి వైపు వేగంగా విస్తరిస్తున్న దృష్ట్యా ముందస్తుగానే ల్యాండ్ బ్యాంక్ సిద్ధం చేయాలని చెప్పారు. భూ లభ్యత తక్కువగా ఉన్న ఉమ్మడి గోదావరి, కృష్ణా జిల్లాల్లో పారిశ్రామిక అవసరాల కోసం ఏపీఐఐసీ సమన్వయంతో ప్రత్యేక ల్యాండ్ పాలసీ తీసుకురావాలని ఆదేశించారు. ఏడాదిలోగా విశాఖలో కన్వెన్షన్ సెంటర్ పూర్తి చేసి, తదుపరి సీఐఐ భాగస్వామ్య సదస్సును అక్కడే నిర్వహించాలని నిర్దేశించారు.

సెమీకండక్టర్ల డిజైన్ క్యాపిటల్‌గా తిరుపతి

తిరుపతి ఆర్థిక ప్రాంతాన్ని గ్లోబల్ సెమీకండక్టర్ డిజైన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, రోబోటిక్స్, డ్రోన్ల రంగాలకు అవసరమైన ఆర్ అండ్ డీ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి క్లస్టర్లను బలోపేతం చేయడంతో పాటు ఈ రీజియన్‌లోని 16 పట్టణాలను పారిశ్రామిక నగరాలుగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు.

తిరుపతి ప్రాంతానికి ఇప్పటికే రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, అందులో రూ.5.70 లక్షల కోట్లు కేవలం గ్రీన్ ఎనర్జీ రంగంలోనే నమోదయ్యాయని వివరించారు. రేర్ ఎర్త్ మినరల్స్ వినియోగానికి సంబంధించి ప్రత్యేక మాగ్నెటిక్ క్లస్టర్, మూడేళ్ల లక్ష్యంతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

హరీశ్ రావు అవినీతిపై చర్యలేవి?

ఫిర్యాదు పత్రాలను ఆమె సామాజిక మాధ్యమం ‘ఎక్స్’ వేదికగా పంచుకున్నారు.“అవినీతికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయి. మరి చర్యలు ఎప్పుడు తీసుకుంటారు సీఎం గారూ?” అంటూ కవిత నేరుగా రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ నెల 14న సీఎంఓకు సమర్పించిన ఈ లేఖలను అధికారులు నవంబర్ 18న స్వీకరించారు. కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ నిర్మాణం, డిజైన్ మార్పులు, పంప్ హౌస్ పనుల్లో తీవ్ర నాణ్యతా లోపాలు జరిగాయని ఆమె ఆరోపించారు.“సిద్దిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ నిర్మాణంలో జరిగిన అవినీతి, డిజైన్ మార్పు, నాణ్యతా లోపాలు జరిగినట్లుగా మా దృష్టికి వచ్చిన అంశాలపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించడమే

దీంతో 5,895 మంది ఫైలేరియా బాధితులకు, 3,024 మంది ఎయిడ్స్ బాధితులకు, 2,356 మంది డయాలసిస్ రోగులకు ఈ పింఛన్లు

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

వెంకటరెడ్డి నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ సమస్యలపై హెల్త్ కమిషనర్‌కు ప్రజావాణి ప్రతినిధుల వినతి

✷ ఆరు నెలలుగా పనిచేయని ల్యాబ్‌ను పునరుద్ధరించాలి.. ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి



వెంకట్ రెడ్డి నగర్, నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్): ఉప్పల్ సర్కిల్ పరిధిలోని వెంకటరెడ్డి నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుతూ ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎర్రం శ్రీనివాస్, తెడ్డు రవీందర్ రావు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ముషారఫ్ ఫారూఖీ (ఐఏఎస్)ను కలిసి వినతిపత్రం అందజేశారు.

వెంకటరెడ్డి నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించిన సందర్భంగా ఆసుపత్రిలో పలు సమస్యలను గుర్తించిన ప్రజావాణి ప్రతినిధులు వాటిని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పది పడకలతో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిలో రోగుల వైద్య పరీక్షల కోసం ఏర్పాటు చేసిన ల్యాబ్ గత ఆరు నెలలుగా పనిచేయడం లేదని, దీంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.అలాగే ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరుకునే ప్రమాదం ఉందని, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం సరిగా లేక అపరిశుభ్రంగా ఉన్నాయని తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించాలని కోరారు.ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును మెరుగుపరిచేందుకు ఉన్నతాధికారులు ప్రతి నెలా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రతినిధుల వినతిపై కమిషనర్ స్పందిస్తూ, సంబంధిత అధికారికి వినతిపత్రాన్ని అందజేసి, ఆసుపత్రిలోని సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎర్రం శ్రీనివాస్, తెడ్డు రవీందర్
రావు పాల్గొన్నారు

బెస్ట్ కౌన్సిలర్ నేషనల్ అవార్డును అందుకున్న మండల కోటేశ్వరరావు



హైదరాబాద్, నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్):పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్.కే. నగర్ డివిజన్ మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వరరావు 2026 సంవత్సరానికిగాను బెస్ట్ కౌన్సిలర్ -- నేషనల్ అవార్డు అందుకున్నారు. నవంబర్ 15న ఢిల్లీలోని కరోల్ బాగ్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 20వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ (బి ఎస్ ఏ) జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు. సుబ్రమణియన్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సాహిత్యాన్ని ప్రోత్సహిస్తూ, ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో అకాడమీ ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులు, సంఘసేవకులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థలకు జాతీయ స్థాయి అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ 20వ జాతీయ మహాసభకు దేశంలోని 28 రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు (డెలిగేట్స్) హాజరైనట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడు మాన్వీర్ సింగ్ పర్చా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం. గౌతమ్, కమిటీ సభ్యులు
తదితరులు పాల్గొన్నారు.

శ్రీనగర్ కాలనీలో రూ.1.03 కోట్లతో బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను పరివేక్షించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

✷ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, కాలనీ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలి -- మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్



బీరప్ప గడ్డ, నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్):బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో రూ.1 కోటి 3 లక్షల వ్యయంతో చేపడుతున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనులను పరిశీలించిన ఆమె కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. బాక్స్ డ్రైన్ నిర్మాణంలో డ్రైన్ లెవెల్స్‌ను ఖచ్చితంగా సరిచూసుకోవాలని, బీరప్పగడ్డ వాటర్ ట్యాంకుల నుంచి ఇరిగేషన్ నాలా వరకు ప్రవహించే వర్షపు నీరు ఈ డ్రైన్ ద్వారానే వెళ్లనున్నందున నిర్మాణంలో ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అలాగే నిర్మాణ పనుల సమయంలో కాలనీ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లేందుకు, తిరిగి ఇళ్లలోకి చేరేందుకు అవసరమైన ర్యాంపులను ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి బాక్స్ డ్రైన్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కాలనీ అధ్యక్షుడు ఓం ప్రకాష్, సభ్యులు ప్రభాకర్ రెడ్డి,
అంజన్న, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా తెలంగాణ సంపత్ నియామకం

✷ యువత అభ్యున్నతికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడి



చిలుకానగర్, నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్): భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ సంపత్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ నియామకంపై తెలంగాణ సంపత్ హర్షం వ్యక్తం చేస్తూ, తనకు ఈ బాధ్యత అప్పగించడంలో ప్రోత్సాహం, సహకారం అందించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎన్‌పీఎస్ఎస్ ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ నాయకులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. యువత అభ్యున్నతికి, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.“పదవి నాకు అలంకారం కాదు.. పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసే బాధ్యత” అనే నినాదంతో ప్రజాసేవకు, పార్టీ కార్యక్రమాలకు అంకితమై పనిచేస్తానని తెలంగాణ సంపత్ స్పష్టం చేశారు.

వెంకటరెడ్డి నగర్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికకు సన్నాహాలు

✷ ఏకాభిప్రాయంతో నవంబర్ 21న కొత్త కార్యవర్గం ఎన్నిక ఎలక్షన్ కన్వీనర్‌గా పెద్దింటి బుచ్చిరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



వెంకటరెడ్డి నగర్, నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్): వెంకటరెడ్డి నగర్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికకు సంబంధించి కోర్ కమిటీ సమావేశం గురువారం ఉదయం 10:30 గంటలకు వెంకటరెడ్డి నగర్ శ్రీ సాయిబాబా దేవాలయంలో నిర్వహించారు. సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు తీసుకోవాల్సిన నిర్ణయాలు, ఎన్నికల ప్రక్రియ, పదవుల కేటాయింపుపై సభ్యులు చర్చించారు. కోర్ కమిటీ సభ్యుల ఏకాభిప్రాయం మేరకు ఈ నెల 21వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు శ్రీ సాయినాథ దేవాలయంలో నూతన కార్యవర్గాన్ని ఏకాభిప్రాయంతో ఎన్నుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు, సీనియర్ నాయకులు, మాజీ కార్యవర్గ సభ్యులు సమావేశానికి హాజరై నూతన కార్యవర్గం ఎంపిక సజావుగా జరిగేందుకు సహకరించాలని కోర్ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.అసోసియేషన్‌లో ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, ట్రెజరర్, వైస్ ప్రెసిడెంట్లు, జాయింట్ సెక్రటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీల పదవులకు ఆసక్తి ఉన్నవారు, కాలనీలో సొంత ఇల్లు కలిగి ఉండటం తప్పనిసరి అర్హతగా పేర్కొంటూ, ఎలక్షన్ కన్వీనర్ పెద్దింటి బుచ్చిరెడ్డిని కలిసి తమ అభ్యర్థిత్వ వినతిపత్రాలను అందజేయాలని కోరారు.నూతన కార్యవర్గంలో పదవుల వివరాలు: ప్రెసిడెంట్ --జనరల్ సెక్రటరీ -- 1,ట్రెజరర్ -- 1,వైస్ ప్రెసిడెంట్లు -- 6,జా యింట్ సెక్రటరీలు -- 6,ఆర్గనైజింగ్ సెక్రటరీలు -- 6,మొత్తం 21 పదవులకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నారు. ఇందులో మహిళలకు మూడు పదవులను రిజర్వ్ చేశారు. ఒక వైస్ ప్రెసిడెంట్, ఒక జాయింట్ సెక్రటరీ, ఒక ఆర్గనైజింగ్ సెక్రటరీ పదవిని మహిళలకు కేటాయించారు.నూతన కార్యవర్గ ఎన్నిక ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు పెద్దింటి బుచ్చిరెడ్డిని ఎలక్షన్ కన్వీనర్‌గా కోర్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మిగిలిన కోర్ కమిటీ సభ్యులు కో-కన్వీనర్లుగా వ్యవహరిస్తారు. కోర్ కమిటీ సభ్యులు నూతన కార్యవర్గంలో ఎలాంటి పదవులు చేపట్టరాదని నిర్ణయించారు. ఎన్నిక ఏకగ్రీవంగా, ప్రశాంతంగా జరిగేందుకు కాలనీ ప్రజలందరూ సహకరించాలని కోరారు. సమావేశంలో బిళ్ళకంటి యాదయ్య, పెద్దింటి బుచ్చిరెడ్డి, వేముల కొండ సోమశేఖర్ గౌడ్, హెచ్. లక్ష్మయ్య, డాక్టర్ బి.వి. చారి, గోద శంకరయ్య, పూజారి సోమయ్య, బాణాల నారాయణ, జి. యాదమ్మ తదితర కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఎన్నికల ప్రక్రియపై సందేహాలు, సలహాలు, సూచనలు ఉన్నవారు ఎలక్షన్ కన్వీనర్ పి. బుచ్చిరెడ్డి (ఫోన్: 9246567910)ను సంప్రదించాలని కోరారు.

ఉక్కు మహిళ ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం మందుముల పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్): భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వే ఆఫ్ ఇండియా సమీపంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, దేశ సమగ్రత, ఐక్యత, పేదల సంక్షేమం, మహిళా సాధికారత కోసం ఇందిరాగాంధీ అందించిన సేవలు భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు, చూపిన నాయకత్వం నేటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ ఆశయాలు, విలువలు, ప్రజా సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం కోసం పనిచేయడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని పరమేశ్వర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇందిరాగాంధీకి ఘన నివాళులర్పించారు.

ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం.. ఘనంగా జయంతి వేడుకలు

✷ ఉప్పల్‌లో ఇందిరా గాంధీకి నివాళులర్పించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి

✷ పాల్గొన్న హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు



ఉప్పల్, నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్):భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ దివంగత శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వే ఆఫ్ ఇండియా వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరా గాంధీ ‘గరీబీ హఠావో’ నినాదంతో పేదలు, అణగారిన వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేశారని కొనియాడారు. ల్యాండ్ సీలింగ్ చట్టం అమలు ద్వారా భూమిలేని నిరుపేద దళిత, గిరిజన, బహుజన వర్గాలకు భూమి పంపిణీ చేసి సామాజిక న్యాయానికి బాటలు వేశారని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయీకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ఆర్థికాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆమె చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.అనంతరం హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ఎన్నో సంస్మరణలు చేపట్టి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించారని తెలిపారు. ఆమె స్ఫూర్తితోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కోఆర్డినేటర్ మహమ్మద్ తౌఫిక్, ఉప్పల్ ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతల బాబురావు, సీనియర్ నాయకులు గన్నారం విజయ్ కుమార్, మురళీకృష్ణ ముదిరాజ్, జావేద్, చింతల లక్ష్మీనారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్, సుమన్ నాయక్, మేకల శివ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దేశ ఐక్యత, అభివృద్ధిలో ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం-- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్



చిలుకానగర్, నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్):దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ములకల పల్లి రాజేష్ ముదిరాజ్ అన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చిలుకానగర్ డివిజన్ పరిధిలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటూ దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. దేశ ఐక్యత, ప్రజా సంక్షేమం, అభివృద్ధి పట్ల ఆమె చూపిన దృఢ సంకల్పం, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకురాలిగా ఇందిరాగాంధీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వేయి స్తంభాల ఆలయ ఆవరణ విస్తరణకు సహకరించాలి

✷ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ, నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్) :భూసేకరణ ప్రక్రియకు ఇళ్ల యజమానులు సహకరించాలని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. చారిత్రక వేయి స్తంభాల ఆలయ అభివృద్ధి, ఆవరణ విస్తరణకు చేపట్టిన భూసేకరణ ప్రక్రియ పైన సంబంధిత అధికారులతో, ఇళ్ల యజమానులతో కలెక్టర్ గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పురావస్తు ప్రాధాన్యత కలిగిన వేయి స్తంభాల ఆలయ పరిసరాల విస్తరణ, అభివృద్ధికి భూసేకరణ చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. ఇందుకు ఇళ్ల యజమానులు సహకరించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి కోరారు ఆలయ ఆవరణ విస్తరణ ద్వారా చారిత్రక కట్టడం అభివృద్ధి ఎంతో ముఖ్యమైనదని.. ఇందుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, కుడా డిప్యూటీ కలెక్టర్, కుడా పీఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకానగర్, నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్):దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ములకల పల్లి రాజేష్ ముదిరాజ్ అన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చిలుకానగర్ డివిజన్ పరిధిలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటూ దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. దేశ ఐక్యత, ప్రజా సంక్షేమం, అభివృద్ధి పట్ల ఆమె చూపిన దృఢ సంకల్పం, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకురాలిగా ఇందిరాగాంధీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

కాళోజీ కళాక్షేత్రానికి కుడా కార్యాలయం తరలింపు



హనుమకొండ, నవంబర్ 19, (నమస్తే హైదరాబాద్) :హనుమకొండలోని ఆర్డీవో కార్యాలయం పక్కన ఉన్న కాకతీయ పట్టణాభి వృద్ధి సంస్థ (కుడా) కార్యాలయాన్ని బాలస ముద్రదంలోని కాళోజీ కళాక్షేత్రం రెండవ, మూడవ అంతస్తులోకి తరలించారు. నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ ఛైర్‌పర్సన్ చాహత్ బాజ్ పాయి సందర్శించారు. కార్యాలయ తరలింపు అనంతరం కుడా లోని ఆయా విభాగాల వారీగా చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి నిర్వహణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. కాళోజీ కళాక్షేత్రంలోని కుడా కార్యాలయం నుండి అధికారులు విధులు నిర్వర్తించనున్నారు. ఈ కార్యక్రమంలో కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్‌రావుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

పౌల్ట్రీ ఫారాల నిర్లక్ష్యం.. కుక్కల దాడిలో దుడ్డే మృతి!



వేలేరు, నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్): హనుమకొండ జిల్లా వేలేరు మండలం గుండ్లసాగర్ గ్రామంలో పౌల్ట్రీ వ్యర్థాల కార ణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన గాదె పెద్దిరెడ్డి, గాదె రాజిరెడ్డి నిర్వహిస్తున్న పౌల్ట్రీ ఫారాల నుంచి మృతి చెందిన కోళ్లను వ్యవసాయ భూముల్లో ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా బహిరంగంగా పడేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.ఈ క్రమంలో మృతి చెందిన కోళ్లను తింటున్న కుక్కలు ఆహారం కోసం చుట్టుపక్కల వ్యవసాయ భూముల్లో సంచరిస్తూ పశువులపై దాడులకు పాల్పడుతున్నాయని తెలిపారు. బుధవారం గుండ్లసాగర్ గ్రామానికి చెందిన వంగ రాజేందర్ తండ్రి కొమురయ్యకు చెందిన వ్యవసాయ బావి వద్ద ఉన్న బర్రె దూడను కుక్కలు దాడి చేసి చంపినట్లు వెల్లడించారు.అంతేకాకుండా వ్యవసాయ పనులకు వెళ్లే రైతుల వెంట కుక్కలు పడి భయాందోళనలకు గురిచేస్తున్నాయని చుటు పక్కల రైతులు వాపోతున్నారు. పౌల్ట్రీ ఫారాల నిర్వాహకులు మృతి చెందిన కోళ్లను నిబంధనలకు అనుగుణంగా పారవేయకుండా వ్యవసాయ భూముల్లో పడేయడం వల్లే ఈ సమస్య తలెత్తుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పౌల్ట్రీ ఫారాల నిర్వాహకులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, మృతి చెందిన దూడ యజమానికి న్యాయం చేయడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

భారతదేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



జనగామ జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) :భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి,ఉక్కు మహిళ,మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా దేవరుప్పుల మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జయంతి వేడుకలు నిర్వహించారు .పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దావేరా అనిల్ కుమార్ ఆధ్వర్యంలో,ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ, దేశ సమగ్రత,ఐక్యత,అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీ యమని ,పేదలు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదిం చుకున్నా యని,ఆమె ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు , ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగారి ఉమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు తోటకూరి రమేష్, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి మేడ విద్యాసాగర్. రతన్. కాడ బోయిన సోమన్న, కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు,

నీతికి మారుపేరు చెరుకు ముత్యంరెడ్డి



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్): స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి నిజంగానే నీతికి, నిజాయితీకి నిలువెత్తు అద్దమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రశంసించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ముత్యంరెడ్డిని గుర్తు చేసి పై విధంగా అన్నారు. ప్రజల కోసం ఎంతో శ్రమించి, ఆస్తులు పోగొట్టుకుని, సర్వం త్యాగం చేసిన గొప్ప నాయకుడు ముత్యం రెడ్డి అని కొనియాడారు. కేసీఆర్, ముత్యం రెడ్డిలు ఇద్దరూ ఒకేసారి రాజకీయాలు మొదలుపెట్టినా, ముత్యంరెడ్డి ముందుగా మంత్రి అయ్యారని తెలిపారు. కానీ కాలక్రమేణా రాజకీయాల్లో ఎవరి పరిస్థితి ఎట్లా మారిందో ప్రజలు ఆలోచించాల్సిన విషయమని పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబం పరిస్థితిని, ముత్యం రెడ్డి కుటుంబం పరిస్థితిని ఒకసారి బేరీజు వేసుకొని ఆలోచించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. “సిద్దిపేట–దుబ్బాక” బంధం “హైదరాబాద్–సికింద్రాబాద్” జంట నగరాల్లాగే సిద్దిపేట, దుబ్బాక కూడా అంతే దగ్గరగా ఉంటాయని తెలిపారు. మొదటి తరం నాయకుల ప్రస్థానం చూస్తే చాలా విషయాలు అర్థమవుతాయని, గతాన్ని ఒకసారి వెనక్కి తిరిగి చూసుకుంటే, నిజాయితీగా పనిచేసిన వాళ్ల పరిస్థితి ఏంటి, రాజకీయంగా ఎదిగిన వాళ్ల పరిస్థితి ఏంటి అనేది స్పష్టంగా తెలుస్తుందని స్పష్టం చేశారు. సిద్దిపేట సభలో సీఎం రేవంత్ రెడ్డి తమ అభిమాన నాయకుడు స్వర్గీయ ముత్యంరెడ్డి సేవలను గుర్తు చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు.

అనురాగ్ యూనివర్సిటీలో ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రీ-రిపబ్లిక్ డే పరేడ్ శిబిరం

- ముఖ్య అతిథిగా హాజరైన ఇఫ్లూ వీసీ ప్రొఫెసర్ ఎన్. నాగరాజు
- వివిధ రాష్ట్రాల వాలంటీర్ల సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్న ముగింపు వేడుకలు





ఘట్‌కేసర్, నవంబర్ 19 :అనురాగ్ యూనివర్సిటీ వేదికగా నిర్వహిస్తున్న ‘వెస్ట్ జోన్ జాతీయ సేవా పథకం (ఆన్ఎస్ఎస్) ప్రీ-రిపబ్లిక్ డే పరేడ్ శిబిరం -- 2026 బుధవారం ఘనంగా ముగిసింది. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కంటింజెంట్ లీడర్లు, అధికారుల సమక్షంలో ముగింపు వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్. నాగరాజు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా అనురాగ్ యూనివర్సిటీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ (స్ట్రాటజీ), ట్రస్టీ అనురాగ్ పల్లా, వైస్ ఛాన్సలర్ డా. అర్చనా మంత్రి, ప్రత్యేక అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్ఎస్-ఎస్ అధికారి డా. మద్దినేని సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ అనేది కేవలం సేవా కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాకుండా, యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, దేశభక్తిని పెంపొందించే గొప్ప వేదిక అని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొనే అవకాశం ప్రతి వాలంటీర్‌కు గర్వకారణమన్నారు. ముగింపు వేడుకల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన వాలంటీర్లు తమ ప్రాంతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రదర్శించిన జానపద నృత్యాలు, సంగీత కళారూపాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ సాగిన ఈ ప్రదర్శనలు జాతీయ సమైక్యతను ప్రతిబింబించాయి. అనంతరం అతిథులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. రీజినల్ డైరెక్టర్, క్యాంప్ డైరెక్టర్ ఆర్. సైదా నాయక్ నాయకత్వంలో, అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, ప్రీ ఆర్డీ క్యాంప్ కోఆర్డినేటర్ డా. సి. మల్లేశ్ సమన్వయంతో ఈ శిబిరం జరిగింది. జాతీయ స్థాయి శిబిరానికి అద్భుతమైన ఆతిథ్యం, సదుపాయాలు కల్పించిన అనురాగ్ యూనివర్సిటీ యాజమాన్యాన్ని క్యాంప్ డైరెక్టర్ ఆర్. సైదా నాయక్ అభినందించారు. శిబిరం విజయవంతానికి సహకరించిన యాజమాన్యం, అధికారులు, అధ్యాపకులు, వాలంటీర్లకు డా. సి. మల్లేశ్ కృతజ్ఞతలు తెలిపారు. నాట్ మీ, బట్ యూ (సేవే మన ధ్యేయం) అనే నినాదంతో శిబిరం ముగిసింది అని అన్నారు.

ఘట్‌కేసర్‌లో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

- చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



ఘట్‌కేసర్, నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్) :భారత మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలను ఘట్‌కేసర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. డివిజన్ పార్టీ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘట్‌కేసర్ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ సమగ్రతకు, పేదల సంక్షేమానికి ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, ఘట్‌కేసర్ సహకార బ్యాంకు చైర్మన్ సింగిరెడ్డి రాం రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ సభ్యుడు సిహెచ్. మచ్చేందర్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖ ప్రతినిధి మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్, డివిజన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, డీసీసీ మాజీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, మాజీ కౌన్సిలర్లు కడపోళ్ల మల్లేష్, కుతాడి రవీందర్ పాల్గొన్నారు. వీరితో పాటు డివిజన్ ప్రధాన కార్యదర్శులు మొహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, మీసాల సుధాకర్ రావు, కందకట్ల మాధవ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సారా శ్రీనివాస్ గౌడ్, అధికార ప్రతినిధి కొత్తకొండ వెంకటేష్, కార్యదర్శి కడపోళ్ల రాజు, మాజీ వార్డు సభ్యుడు ఎ. రహీం, మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఫరూక్ భాయ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తోక మల్లేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనుజ నాయక్, కోశాధికారి కట్కూరి నర్సింగ్ రావు హాజరయ్యారు. అలాగే సీనియర్ నాయకులు బొక్క సత్తి రెడ్డి, అఫ్రోజ్ ఆలీ, కట్ట సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అఫు, ఉపాధ్యక్షుడు రఫియుద్దీన్, నాయకులు బొక్క నరసింహా రెడ్డి, బద్రి, ఎం. శ్రీనివాస్, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

దివంగత ప్రధాని ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

- రాజకీయ లబ్ధి కోసం చరిత్రను తప్పుదోవ పట్టిస్తున్న బీజేపీ
- దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధాని ఇందిరాగాంధీ
- మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



గజ్వేల్, / సయ్యద్ జహీర్ / నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్):దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధాని ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. దివంగత ఇందిరా గాంధీ జయంతి వేడుకలు గజ్వేల్ లో గురువారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాయిని యాదగిరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పీసీసీ నాయకులు నాయిని యాదగిరి, మండల పార్టీ బాధ్యులు సుఖేందర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు షరీఫ్, సీనియర్ నేత నక్క రేగొండ గౌడ్, మజీద్ కమిటీ చైర్మన్ మతిన్, కౌన్సిలర్లు గుగ్లోతు రమేష్, గుంటుకు శ్రీనివాస్, నక్క రాములు గౌడ్ లతో కలిసి ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ, గాంధీల కుటుంబం ఎనలేని సేవలుశీదించగా రాజకీయ లబ్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ చరిత్రను తప్పుదోవ పట్టిస్తూ పబ్బం గడుపుతున్నట్లు ఎద్దేవా చేశారు. దేశ ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన దివంగత ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ సేవలు ఎన్నటికీ మరిచిపోరని, అయితే మతాలు, కులాలు, ప్రాంతాలుగా విభజిస్తూ రాజకీయ లబ్ధికి చరిత్రను తప్పుదోవ పట్టిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ కొత్త కథలకు తెరలేపు తున్నట్లు విమర్శించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బీజేపీ అసలు పుట్టనేలేదని గుర్తు చేశారు. ప్రపంచంలోనే దివంగత ఇందిర అత్యంత శక్తివంతమైన మహిళగా గుర్తింపు పొందగా, శత్రు దేశాలను గడగడలాడించిన ఆమె ఘన చరిత్ర ఎవరు కాదనలేని సత్యమని తెలిపారు. ఇందిరాగాంధీ పోరాట పటిమ, సేవలను ప్రపంచ దేశాలు గుర్తించగా, ఉక్కు మహిళగా ప్రశంసలందుకున్నట్లు చెప్పారు. గరిబీ హఠావో, బ్యాంకుల జాతీయకరణ, 20 సూత్రాల పథకం, రాజభరణాల రద్దు తదితర అమలుతో పేదల జీవితాలలో ఆమె చిరస్థాయిగా నిలిచిందని అన్నారు. అద్భుతమైన పాలనతో ప్రపంచ దేశాల మన్ననలు పొందిన దివంగత ఇందిర నేటితరశీ యువతకు ఆదర్శమని, అలాగే దేశ ప్రజలతో ఆ కుటుంబానికి విడదీయరాని బంధం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హామీలను వెంటనే అమలు చేయాలి

- లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరో ఉద్యమం తప్పదు
- టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గాడిపల్లి తిరుపతిరెడ్డి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 19 (నమస్తే హైదరాబాద్):ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో మరో పోరాటానికి సిద్ధం కావాల్సి వస్తుందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గాడిపల్లి తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా శాఖ కమిటీ సమావేశం గురువారం జిల్లా కేంద్రంలోని ఉపాధ్యాయ భవన్‌లో జిల్లా అధ్యక్షులు అమ్మన నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం జాప్యం చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే 51 శాతం ఫిట్‌మెంట్‌తో నూతన వేతన సవరణ సంఘం (పీఆర్సీ)ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం (డీఏ) బకాయిలను వెంటనే విడుదల చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులను అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో, అన్ని రకాల వ్యాధులకు వర్తింపజేయాలని కోరారు. పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించడం తోపాటు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు రావాల్సిన రిటైర్మెంట్ ప్రయోజనాలను ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ) ఆధ్వర్యంలో మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు. హక్కుల సాధన కోసం ఉపాధ్యాయులంతా ఐక్యంగా ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్, రాష్ట్ర కౌన్సిలర్లు విజేందర్ రెడ్డి, జమీర్ మోహి యొద్దీన్, గంగా భవాని, రాంరెడ్డి, విద్యారాణి, జిల్లా ఉపా ధ్యక్షులు మల్లేశం, పాపిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సుశీల, సత్యకృష్ణ, శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు శివాజీ, కొండల్ రెడ్డి, నర్సింలు గౌడ్, శ్రీలత, మహేందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

తెలంగాణలో వేల కోట్ల ధాన్యం మాయం! - రంగంలోకి సీఐడీ, విజిలెన్స్ - 25 మంది అరెస్ట్

హైదరాబాద్:తెలంగాణలో కస్టమ్ మిల్లింగ్ రైస్ అక్రమాలు భారీ స్థాయిలో వెలుగులోకి వస్తున్నాయి. ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యాన్ని, కొందరు మిల్లర్లు పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్నట్లు విజిలెన్స్ తనిఖీల్లో బయటపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 26 జిల్లాల్లోని 300 రైస్ మిల్లుల్లో తనిఖీలు చేయగా ఏకంగా రూ.2,196 కోట్ల విలువైన ధాన్యం గల్లంతైనట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో 63 మంది మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు కాగా 25 మందిని అరెస్ట్ చేశారు. నోటీసుల నేపథ్యంలో ఇప్పటివరకు రూ.1,500 కోట్లు వసూలయ్యాయి. అటు సీఐడీ కూడా రంగంలోకి దిగడంతో మిల్లర్లలో ఆందోళన మొదలైంది.రూ.6,700 కోట్ల అక్రమాలు జరిగినట్లు నివేదికరాష్ట్రంలో సుమారు 3 వేల రైస్ మిల్లులు ఉండగా 2021-22 నుంచి కస్టమ్ మిల్లింగ్ రైస్ కేటాయింపుల్లో అక్రమాలు భారీగా జరిగినట్లు పౌరసరఫరాల శాఖ గుర్తించింది. మిల్లులకు కేటాయించిన ధాన్యాన్ని ప్రభుత్వానికి తిరిగి



బియ్యం రూపంలో అప్పగించకుండా పక్కదారి పట్టించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో సుమారు రూ.6,700 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు పౌరసరఫరాల శాఖ నివేదిక రూపొందించింది. దీంతో గత జులైలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు తనిఖీలు ప్రారంభించాయి. ఇప్పటివరకు 26 జిల్లాల్లోని దాదాపు 300 మిల్లుల్లో సోదాలు, తనిఖీలు నిర్వహించగా రూ.2,196 కోట్ల విలువైన ధాన్యం గల్లంతైనట్లు వెల్లడైంది.ఆ నాలుగు జిల్లాలో కోట్ల విలువైన ధాన్యం గల్లంతుపది శాతం మిల్లుల్లోనే సుమారు రూ.4 వేల కోట్ల వరకు అక్రమాలు జరిగినట్లు శాఖ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా నాలుగు జిల్లాల్లో భారీగా అక్రమాలు గుర్తించారు. సూర్యాపేట జిల్లాలో సుమారు రూ.810 కోట్లు, నిర్మల్‌లో రూ.670 కోట్లు, నిజామాబాద్‌లో రూ.600 కోట్లు, మెదక్‌లో దాదాపు రూ.300 కోట్ల విలువైన ధాన్యం గల్లంతైనట్లు తేలింది. దీంతో ఈ నాలుగు జిల్లాల్లోని మిల్లర్ల కార్యకలాపాలపై విజిలెన్స్ ప్రత్యేక దృష్టిసారించింది. ముఖ్యంగా ఒక జిల్లాలోనే గత నాలుగేళ్లలో 24 కొత్త రైస్ మిల్లులు ఏర్పాటైనట్లు గుర్తించడంతో వాటి ఏర్పాటు వెనుక కారణాలు, అక్రమాలకు పాల్పడిన మిల్లర్లకు సహకరించిన అధికారులెవరైనా ఉన్నారా అనే కోణంలోనూ విచారణ చేస్తున్నారు.63 మంది మిల్లర్లపై క్రిమినల్ కేసులు, 25 మది అరెస్టుమరోవైపు ధాన్యం గల్లంతు వ్యవహారంలో మిల్లర్లపై చర్యలు కఠినతరం అవుతున్నాయి. విజిలెన్స్ తనిఖీల్లో అక్రమాలు గుర్తించిన తర్వాత, పౌరసరఫరాల శాఖ అధికారులు తొలుత మిల్లర్లకు కొంత గడువు ఇచ్చి రికవరీ నోటీసులు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ డబ్బులు చెల్లించని వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లలో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయిస్తున్నారు. ఇలా ఇప్పటివరకు 63 మంది మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు కాగా వారిలో 25 మందిని అరెస్ట్ చేశారు. కేసులు, అరెస్టుల భయంతో పలువురు మిల్లర్లు గల్లంతైన ధాన్యం విలువను తిరిగి చెల్లించేందుకు ముందుకొస్తున్నారు. ఇప్పటివరకు సుమారు రూ.1,500 కోట్లు వసూలయ్యాయి. ఇందులో మూడు జిల్లాల నుంచే రూ.910 కోట్లు ప్రభుత్వానికి తిరిగి అందాయి.హైకోర్టును ఆశ్రయిస్తున్న మిల్లర్లుసూర్యాపేటలో రూ.430 కోట్లు, నిజామాబాద్‌లో రూ.240 కోట్లు, నిర్మల్‌లో రూ.230 కోట్లను మిల్లర్లు చెల్లించారు. పాల్పడిన మిల్లర్లు, వారికి సహకరించిన అధికారుల పాత్రను కూడా వెలికితీసేందుకు దర్యాప్తు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి.

విద్యాసాగర్ మృతి పట్ల కేసీఆర్ సంతాపం



హైదరాబాద్ :
మలి దశ తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అచ్చా విద్యాసాగర్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యాసాగర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా కేసీఆర్ నాటి టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సమయం నుంచి విద్యాసాగర్‌తో తనకు ఉన్న ఉద్యమ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "వరంగల్ కేంద్రంగా సాగిన తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యాసాగర్ మరణంతో తెలంగాణ ఒక నిఖార్సయిన ఉద్యమకారున్ని కోల్పోయింది" అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వరంగల్ వేదికగా సాగిన పోరాటాల్లో, ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఉద్యమాన్ని ముందుండి నడిపించడంలో ఆయన పోషించిన పాత్ర ఎనలేనిదని గుర్తుచేశారు.అచ్చా విద్యాసాగర్ మృతి పట్ల మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కూడా తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమానికి, పార్టీకి విద్యాసాగర్ అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ఆయన మరణం పార్టీకి, ఉద్యమకారులకు తీరని లోటని పేర్కొంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉద్యమ కాలం నుంచి నిబద్ధతతో పనిచేసిన సీనియర్ నేత విద్యాసాగర్ మృతితో బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర విషాదం నెలకొంది.

నచ్చిన నంబర్ కావాలంటే ఇక స్పీడ్ పెంచాల్సిందే:

తెలంగాణ రవాణా శాఖ కీలక నిర్ణయం

హైదరాబాద్: :నచ్చిన ఫ్యాన్సీ నంబర్ కోసం కొత్త వాహనాలకు నెలల తరబడి శాశ్వత రిజిస్ట్రేషన్ చేయకుండా తిప్పే ఆటలకు తెలంగాణ రవాణా శాఖ గట్టిగా అడ్డుకట్ట వేసింది. తాత్కాలిక రిజిస్ట్రేషన్ (టీఆర్) తీసుకున్న తర్వాత రోడ్లపై తిరుగుతూ కాలయాపన చేసే ధోరణిని అరికట్టేందుకు తాజాగా నిబంధనలను కఠినతరం చేసింది. ఇప్పటివరకు ఫ్యాన్సీ నంబర్ ఎంపిక కోసం కల్పించిన రెండు నెలల సుదీర్ఘ గడువును సగానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇకపై నెల రోజుల్లోపే ప్రక్రియ మొత్తం తేల్చుకోవాలని స్పష్టం చేస్తూ జారీ చేసిన నూతన ఉత్తర్వులు బుధవారం నుంచే అమల్లోకి వచ్చాయి.కొత్త నిబంధనల ప్రకారం.. తాత్కాలిక రిజిస్ట్రేషన్ జారీ అయిన తేదీ మొదలుకొని సరిగ్గా 30 రోజుల్లోనే నిర్దేశిత నంబర్ రిజర్వేషన్, ఆన్‌లైన్ బిడ్డింగ్, ఫీజుల చెల్లింపు వ్యవహారాలన్నీ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. ఆ గడువు దాటితే వాహనదారుడికి ఎలాంటి ప్రత్యేక హక్కులు ఉండవు. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ దానంతట అదే ఒక సాధారణ ర్యాండమ్ నంబర్‌ను కేటాయించేస్తుంది. ఆ తర్వాత ఇక ఫ్యాన్సీ నంబర్ మార్చుకునే అవకాశం ఉండదు. షోరూమ్‌లో బండి డెలివరీ ఇచ్చే సమయంలోనే ఈ కొత్త నిబంధనల గురించి కొనుగోలుదారులకు వివరంగా చెప్పాలని డీలర్లను రవాణా శాఖ అప్రమత్తం చేసింది.గతంలో 60 రోజుల వెసులుబాటు ఉండటంతో చాలామంది టీఆర్ నంబర్లతోనే దర్జాగా రోడ్లపై వాహనాలను నడిపేవారు.



'నా 26 ఏళ్ల సర్వీసులో 20 ట్రాన్స్‌ఫర్‌లు' ఏ పోస్టింగ్ ఇచ్చినా తగ్గేది లేదన్న సజ్జనర్


హైదరాబాద్:తనపై సోషల్ మీడియాలో విపరీతంగా వస్తున్న విమర్శలపై అగ్నిమాపక శాఖ డీజీ వీసీ సజ్జనర్ స్పందించారు. కొందరు తమ ఉనికి చాటుకునేందుకే తన ఫోటో, పేరు వాడుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి ఆధారాలు లేకుండా చేసే ఆరోపణలకు కాలమే సమాధానం చెబుతుందని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ సీపీగా ఉన్న సజ్జనర్‌పై ప్రభుత్వం బదిలీ వేటు వేయడంతో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి నాగేశ్వర్ రావు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. 'సజ్జనర్ యూనిఫాం వేసుకున్న ఒక క్రిమినల్ అని అందులో రాసుకొచ్చారు' ఆ వ్యాఖ్యలపై సజ్జనర్ పరోక్షంగా స్పందించారు. అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖ డీజీగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సజ్జనర్ విలేకరుల ప్రశ్నలకు బదులిచ్చారు.26 ఏళ్లలో 20 పోస్టింగ్‌లుతాను సర్వింగ్ ఆఫీసర్‌ని, రోడ్డుపైకి వచ్చి గొడవ చేసే



పరిస్థితి లేదని సజ్జనర్ అన్నారు. తన పేరు, సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ పెడితే మైలేజ్ వస్తుందని కొందరు అలా చేస్తున్నారని, సమయం వచ్చినప్పుడు చట్టం తన పని తాను చేసుకుపోతుందని పేర్కొన్నారు. వీటన్నింటిపై కచ్చితంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తన 26 ఏళ్ల సర్వీసులో ఏం చేశానో, తన త్యాగమేంటో తెలంగాణ ప్రజలందరికీ తెలుసన్నారు. 26 ఏళ్లలో 20 పోస్టింగ్‌లు వచ్చాయని, ప్రభుత్వం ఏ బాధ్యత అప్పగించినా అంకిత భావంతో పనిచేస్తానని చెప్పారు. ఏ పోస్టింగ్ ఇచ్చినా తగ్గేది లేదని చెప్పుకొచ్చారు."నేను ఒక ఐపీఎస్? ఆఫీసర్‌ను కనుక కొన్ని పరిమితులుంటాయి. రోడ్డుపైకి ఎక్కి గొడవ చేసే పరిస్థితి ఉండదు. విమర్శించిన వారికి కాలమే సమాధానం చెబుతుంది. ఎవరు ఏంటనేది అందరికీ తెలుసు. ఈ రాష్ట్రంలో 26 ఏళ్ల నుంచి రకరకాల జిల్లాల్లో పనిచేసి వచ్చాను. నేను ఏం చేశాను అనేది ప్రజలందరికీ తెలుసు. విమర్శలు చేసే వాళ్లు ఉనికి చాటుకోవడానికి సజ్జనర్ ఫోటోలు, పేర్లు పెడితే ఎక్కువ చూస్తారని చేస్తున్నారు. వారికి కాల మే సమాధానం చెబుతుంది. కొందరు వారి ఉనికి చాటుకోవడానికి నా ఫోటో, పేరు పెట్టి దుష్ప్రచారం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. దానికి ఎటువంటి ఆధారం లేదు. చట్టం తన పని తాను చేయాల్సి వస్తుంది. టైమ్? వచ్చినప్పుడు చర్యలు తీసుకుంటాం "తెలంగాణలో అగ్నిప్రమాదాల నివారణ, రెస్పాన్స్ టైమ్‌ను మరింత మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెడతామని సజ్జనర్ చెప్పారు. ఫైర్, ఎన్‌పీఎఫ్ విభాగాల్లోని 5 వేల మంది సిబ్బందికి గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ అమలు చేస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో వేగంగా పెరుగుతున్న హైరైజ్ బిల్డింగ్‌లు, ఇండస్ట్రీస్‌లో ఫైర్ సేఫ్టీపై లోతైన ఆడిట్ నిర్వహిస్తామన్న డీజీ పాత భవనాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, హాస్టళ్లలో అగ్నిమాపక నిబంధనలు కఠినంగా అమలు చేయనున్నట్లు వివరించారు. మంది ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు.

ఓయూలో యువ మేధస్సు - 88 బృందాలతో 'అన్వేషణ్-2026' సదస్సు

హైదరాబాద్ :ఉస్మానియా విశ్వవిద్యాలయం మరో అరుదైన ఘట్టానికి వేదికైంది. యువ విద్యార్థుల్లోని పరిశోధనా ప్రతిభను వెలికితీసేందుకు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ సహకారంతో నిర్వహిస్తున్న 'అన్వేషణ్-2026' ఘనంగా జరిగింది. ఈ సదస్సులో దక్షిణాది రాష్ట్రాల నుంచి వచ్చిన యువ శాస్త్రవేత్తలు తమ వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించారు. సమాజంలోని సమస్యలకు పరిష్కారాలు చూపే ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయి.మరో అరుదైన ఘట్టానికి వేదికగా ఓయూ క్యాంపస్ విద్యార్థుల మేధస్సుకు పదును పెడుతూ, సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే అరుదైన ఆవిష్కరణ ప్రదర్శనకు ఉస్మానియా యూనివర్సిటీ వేదికైంది. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అన్వేషణ్-2026' సౌత్ జోన్ సదస్సు ఘనంగా ప్రారంభమైంది.ఈ ప్రదర్శన కార్యక్రమానికి దక్షిణ భారత్‌లోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళం, తమిళనాడు నుంచి 88 బృందాల్లో 234 మంది విద్యార్థులు తమ పరిశోధన ప్రాజెక్టులను ప్రదర్శించారు.



బేసిక్ సైన్సెస్, అగ్రికల్చర్ సైన్సెస్, సోషల్ సైన్సెస్, ఇంటర్ డిసిప్లీనరీ, ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్, హెల్త్ సైన్సెస్‌లో ప్రాజెక్టులను ప్రదర్శించారు.మేం ఉమెన్? సేఫ్టీ స్మార్ట్? వాచ్? కనుగొన్నాం. చిన్న పిల్లలు, కాలేజీ అమ్మాయిలు, ప్రతి ఒక్కరూ ఎలాంటి నెట్?వర్క్? లేకుండా ఈ వాచ్?ను యాక్సెస్? చేసుకోవచ్చు. వాచ్?లో ఉన్న ఒక బటన్? నొక్కితే చాలు దగ్గరలోని పోలీస్? స్టేషన్?కు, తల్లిదండ్రులకు వారు ఎక్కడున్నారో సమాచారం వెళుతుంది. - విద్యార్థిని ఆధునిక సాంకేతికతతో సరికొత్త పరికరాల ఆవిష్కరణ ఆయా విభాగాల కు చెందిన విద్యార్థులు సమస్యలకు పరిష్కారా లు చూపేలా వీటిని రూపొంది ంచారు. మేధస్సుకు పదును పెట్టి సాంకేతికతను వినియోగించు కొని సరికొత్త పరికరాలను ఆవిష్కరిం చారు. వాటిని పీపీటీ రూపంలో న్యాయనిర్ణేతల ముందు ప్రదర్శించి వాటి పనితీరును వివరించారు. ఏ తరహా సమస్యకు తమ ఆవిష్కరణ పరిష్కారం చూపుతుంది. తాము దానిని ఎలా రూపొందించాము. అనే వివరాలను వివరిస్తున్నారు. ఇదే క్రమంలో న్యాయనిర్ణేతలు సైతం విద్యార్థుల ఆవిష్కరణలపై సూచనలు, సలహాలు అందించారు.మోకాళ్ల నొప్పులతో మెట్లు ఎక్కేవారికి రక్షణ కవచంవిద్యార్థి దశలోని ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టిన వీరు ఆయా రంగాల్లోని సమస్యలు గుర్తించి వాటికి పరిష్కారం చూపేలా ప్రత్యేక పరికరాలు రూపొందించారు. వాటిల్లో మోకాళ్ల నొప్పులతో మెట్లు ఎక్కేవారికి రక్షణ కవచంతో పాటు శీతల పానీయాల్లో మత్తుమందును కనిపెట్టే కోడిగుడ్డు పెంకు, ఆసుపత్రుల్లోని బయో వ్యర్థాలను వేరు చేసే చెయ్యి ఇలాంటి వినూత్న ఆవిష్కరణను ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించారు. ప్రయోగాత్మకంగా వీటిని పరిశీలించిన అనంతరం వాటి ప్రాముఖ్యతలను వివరిస్తున్నారు.పంట పొలంలోకి జంతువులు వచ్చి దూరితే, పంట నాశనం అవుతుంది. ఇలా కాకుండా ఉండేందుకు ఇప్పటి వరకు చాలా మంది దీనిపై ఆవిష్కరణలు చేశారు. మేం ఈ సమస్యకు డ్యుయల్ డిటెక్షన్ సిస్టమ్?ను కనుగొన్నాం. - విద్యార్థినిదక్షిణాది రాష్ట్రాల నుంచి 88 బృందాలుగా వచ్చిన విద్యార్థుల ఆవిష్కరణల్లో ఉత్తమమైనవి ఎంపిక చేసి బహుమానం అందిస్తారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన విజేతలు జాతీయ స్థాయి అన్వేషణ్ సదస్సులో దక్షిణ భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.

రేవంత్ రెడ్డిది అవినీతి పాలన.. కనీసం ప్రజలకు మంచి నీళ్లు ఇవ్వడం లేదు

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతి పాలన ఆకాశానికంటున్నదని అనేక రుజువుల్లో కళ్లకు కనబడుతున్నాయని ప్రజా శాంతి పార్టీ అధినేత కేపీ పాల్ తెలిపారు. రేవంత్ రెడ్డి పాలన గురించి కేపీ పాల్ మీడియాతో మాట్లా డుతూ.. ఇప్పుడు ఏడుగురు అన్నదమ్ములు దోచుకున్న ఆస్తి కొన్ని లక్షల కోట్లు అని బీఆర్ ఎస్ వాళ్లు, బీజేపీ వాళ్లు, నిపుణులు ఆరోపిస్తున్నారు.. దాని మీద విచారణ లేదు సరికదా.. ఇప్పుడు మొన్న భారత్ సమ్మిట్ జరిగింది.. నోవాటెల్ హోటల్‌లో ఎన్ని వందల కోట్లు ఖర్చు పెట్టారో లెక్కలేసుకోవాలన్నారు.భారత్ సమ్మిట్ కి రాహుల్‌గాంధీ, ఇతర నేతలను పిలిపించుకోవడం తాగడం, డ్యాన్స్ లేయడం కళ్లతో అందరూ చూశారు.. ఎందుకు కొన్ని మీడియా సంస్థలు ఈ విషయాన్ని రిపోర్ట్ చేయడం లేదన్నారు కేపీ పాల్. ఇలాంటి అవినీతి పాలన చేస్తూ కనీసం తెలంగాణ ప్రజలకు మంచి నీళ్లు అందించలేకపోతున్నారని ఫైర్ అయ్యారు. ఇచ్చిన ఆరు వాగ్దానాలు ఇప్పటికీ నెరవేర్చలేదు.. రైతుల



ఆత్మహత్యలు ఎక్కువైపోయాయి.. తాగేందుకు కూడా నీళ్లు లేకపోతే.. ఇక పంటలేం పండుతాయని ప్రశ్నించారు.. బైబిల్‌లో ఒక మాట ఉంటుంది.. అవినీతి పరుడు రాజ్యాన్ని ఏలితే రాష్ట్రమంతా అవినీతి అయిపోతుందని.. మళ్లీ ఇప్పుడు గ్లోబల్ సమ్మిట్ అంట.. ప్రపంచ కుబేరులను పిలిచి డిసెంబర్ 7,8, 9 వ తేదీల్లో నిర్వహిస్తున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి ఏడుగురు అన్నదమ్ములు కలిసి లక్షల కోట్లు ప్రజల సొమ్ము దోచుకుంటున్నారు. రూ.50 లక్షలు ఇస్తూ దొరికిన దొంగ రేవంత్ రెడ్డిని సీఎం చేసి, రాష్ట్రాన్ని వాళ్లు దోచుకోవడానికి లైసెన్స్ ఇచ్చారని కేపీ పాల్ మండిపడ్డారు.

ఆయన చెప్పింది నిజమే...తెలంగాణలో గుండాల రాజ్యం, అవినీతి రాజ్యం నడుస్తుంది

ఢిల్లీకి చేరిన రాజగోపాల్ రెడ్డి వీడియోలు - అనిరుధ్ రెడ్డిపై కూడా పరిశీలన



మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నట్లు తెలంగాణలో గుండాల రాజ్యం, అవినీతి రాజ్యం నడుస్తుందని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. రాజగోపాల్ రెడ్డి నిన్న నిజాలు చెప్పడానికి ప్రయత్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిధుల సమస్య రాలేదు.. కమ్యూనికేషన్ గ్యాప్ రాలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు ఎప్పుడు అడిగినా లేదని సమాధానం చెప్పలేదని ఆయన గుర్తు చేశారు. గత ముఖ్యమంత్రి (కేసీఆర్) ప్రతి నియోజకవర్గం అభివృద్ధి చెందాలని పని చేశారు. రేవంత్ రెడ్డి మాత్రం ఆయనతో మంచిగా ఉన్న ఎమ్మెల్యేలకే నిధులు ఇస్తున్నారని విమర్శించారు. బంగారు తెలంగాణ కావాలంటే ప్రతిఒక్క నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలన్నారు. ఎమ్మెల్యేలు ఫోన్ చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఇది పద్ధతి కాదని రేవంత్ రెడ్డి తన వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు.

హైదరాబాద్ :తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీలో సొంత ఎమ్మెల్యేల అసమ్మతి స్వరాలు ఇప్పుడు హస్తిన పెద్దల వరకు చేరాయి. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సొంత ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరుపై చేసిన సంచలన వ్యాఖ్యలను ఏఐసీసీ అధిష్టానం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. మునుగోడు వేదికగా ముఖ్యమంత్రిని ఉద్దేశించి రాజగోపాల్ రెడ్డి అత్యంత ఘాటు పదజాలంతో విమర్శలు చేయడంతో, దీనిపై పూర్తి స్థాయి నివేదిక అందించాలని ఢిల్లీ పెద్దలు తెలంగాణ పీసీసీ నాయకత్వాన్ని ఆదేశించినట్లు సమాచారం. హైకమాండ్ ఆదేశాల మేరకు టీపీసీసీ నేతలు రాజగోపాల్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన పూర్తి వీడియో క్లిప్పింగ్‌లను,



ఆయన వ్యాఖ్యల తెలుగు, ఆంగ్ల అనువాద సారాంశాన్ని ఢిల్లీకి పంపినట్లు పార్టీ అంతర్గత వర్గాలు చెబుతున్నాయి.ఈ పరిణామంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. రాజగోపాల్ రెడ్డి వ్యవహారం ప్రస్తుతం అధిష్టానం పరిశీలనలో ఉందని స్పష్టం చేశారు. పార్టీ గీత దాటి బహిరంగ విమర్శలు చేసే వారిపై క్రమశిక్షణా కమిటీ దృష్టి సారించిందని, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌తో చర్చించిన తర్వాత తగిన నిర్ణయం తీసుకుంటామని ఆయన సంకేతాలిచ్చారు. అయితే, నిధుల కేటాయింపు అంశంపై స్వరం పెంచిన అనిరుధ్ రెడ్డి విషయంలో కంటే, నేరుగా ముఖ్యమంత్రి వ్యక్తిత్వాన్ని, పదవీ కాలాన్ని ఉద్దేశించి సవాళ్లు విసిరిన రాజగోపాల్ రెడ్డి అంశమే ఇప్పుడు గాంధీభవన్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాజగోపాల్ రెడ్డిపై అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే దానిపై రాజకీయ విశ్లేషకుల్లో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిపై ఏకపచనంతో విమర్శలు చేసిన తర్వాత కూడా చర్యలు తీసుకోకపోతే, ఇతర అసంతృప్త ఎమ్మెల్యేలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని, కాబట్టి కనీసం షోకాజ్ నోటీసు జారీ చేయడం లేదా పార్టీ నుంచి తాత్కాలికంగా సస్పెండ్ చేయడం వంటి కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పార్టీ క్రమశిక్షణను కాపాడాలంటే కఠిన చర్యలు తప్పవని సీనియర్ నేతలు కొందరు హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.మరోవైపు, రాజగోపాల్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేసేంత సాహసం కాంగ్రెస్ అధిష్టానం చేయకపోవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు ప్రభుత్వంపై విమర్శలు పెంచుతున్న తరుణంలో, రాజగోపాల్ రెడ్డిని సస్పెండ్ చేస్తే ఆయన మళ్లీ పార్టీ మారి మునుగోడులో మరో ఉపఎన్నికకు దారితీసే పరిస్థితి ఏర్పడుతుందని నాయకత్వం భావిస్తున్నట్లు చసమాచారం. క్రమశిక్షణ పేరిట సస్పెన్షన్ అస్త్రాన్ని ప్రయోగిస్తారా అన్నది రాబోయే కొద్ది రోజుల్లో తేలిపోనుంది.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

ఆర్థిక, విద్యా సంవత్సరానికి తేడా తెలియదు – ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై జగన్ అబద్ధాలు



అమరావతి:ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. ఆర్థిక సంవత్సరానికి, విద్యా సంవత్సరానికి మధ్య ఉన్న కనీస తేడా కూడా తెలియని జగన్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియని జగన్‌కు, ఇప్పుడు ఈ లెక్కలు అర్థమవుతాయని ఆశించడం అత్యాశే అవుతుందని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి కనీస పరిపాలన అంశాలు తెలియకపోవడం నిజంగా విచారకరమని వ్యాఖ్యానించారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం రూ.3 వేల కోట్లు విడుదల చేశామని అసెంబ్లీలో చెప్పిన మాటకు తాను పూర్తిగా కట్టుబడి ఉన్నానని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరాల వారీగా విడుదల చేసిన నిధుల వివరాలతో కూడిన పూర్తి నివేదికను ఆయన విడుదల చేశారు. ఏ త్రైమాసికంలో నిధులు విడుదల చేశామన్నది వేరని, ఏ విద్యా సంవత్సరపు బకాయిలకు వాటిని చెల్లించామన్నది వేరని వివరించారు. ఈ రెండింటినీ కలిపి ప్రజల్లో, విద్యార్థుల్లో గందరగోళం సృష్టించడం ఎంతమాత్రం సరికాదని హితవు పలికారు. ఏ త్రైమాసికంలో ఎంత మొత్తం చెల్లించామో తమ నివేదికలో అత్యంత స్పష్టంగా చూపించామని తెలిపారు. చేసి మరీ కళాశాలలకు ఫీజులు చెల్లించాల్సిన దుస్థితి ఉండేదని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పరిస్థితిని పూర్తిగా మార్చామని స్పష్టం చేశారు. విద్యార్థులపై, వారి తల్లిదండ్రులపై ఎలాంటి ఫీజుల భారం పడకుండా నేరుగా కళాశాలల ఖాతాలకే నిధులు జమ చేసే పారదర్శక విధానాన్ని తీసుకొచ్చామని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి లోకేశ్ తెలిపారు. పెండింగ్ బకాయిల భారాన్ని తగ్గించేందుకు ప్రతి నెలా రూ.200 కోట్ల నుంచి రూ.300 కోట్ల చొప్పున ఫీజు నిధుల విడుదలకు అనుగుణంగా బడ్జెట్‌లో అవసరమైన సర్దుబాట్లు జరుగుతాయని లోకేశ్ స్పష్టం చేశారు.వైఎస్సార్సీపీ హయాంలో విద్యార్థులకు తిప్పలు : గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఎప్పుడూ సకాలంలో విడుదల కాలేదని మంత్రి లోకేశ్ విమర్శించారు. ప్రభుత్వం నుంచి నిధులు ఎప్పుడు వస్తాయో తెలియక, అప్పటివరకు విద్యార్థుల తల్లిదండ్రులే అప్పులు రీయింబర్స్‌మెంట్ నిధులను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటినీ వీలైనంత త్వరగా పూర్తిస్థాయిలో చెల్లించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. ప్రధాన లక్ష్యమని చెప్పారు. కేవలం రాజకీయ స్వార్థం కోసం విద్యార్థులను పావుగా వాడుకోవద్దని, వారిని అనవసర ఇబ్బందులకు గురిచేయవద్దని జగన్‌కు మంత్రి లోకేశ్ హితవు పలికారు.

పాములపాడు ఎంపీపీ ఎన్నికల వేళ ఉద్రిక్తత.. బైరెడ్డి సిద్ధార్థ్‌రెడ్డి గృహనిర్బంధం



నంద్యాల జిలా:వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ్‌రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కర్నూలులోని ఆయన నివాసం వద్ద భారీగా మోహరించిన పోలీసులు, ఆయన బయటకు రాకుండా గృహ నిర్బంధం విధించారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని పాములపాడు వెళ్లకుండా ఆయనను అడ్డుకున్నారు.పాములపాడు మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) ఎన్నిక నేపథ్యంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పాములపాడు మండలంలో మొత్తం 12 ఎంపీటీసీ స్థానాలు ఉండగా... వైసీపీ 6, టీడీపీ 5, స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానంలో గెలుపొందారు. దీంతో అక్కడ ఎంపీపీ పీఠం దక్కించుకునేందుకు తీవ్ర పోటీ నెలకొంది.ఈ నేపథ్యంలో పోలీసుల తీరు, అధికార కూటమి ప్రభుత్వంపై బైరెడ్డి సిద్ధార్థ్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎంపీపీ ఎన్నికల వేళ టీడీపీ కుట్ర రాజకీయాలకు తెరలేపిందని ఆయన ఆరోపించారు. “టీడీపీ ఎన్ని కుట్రలు చేసినా ప్రజాతీర్పుతో గెలిచాం. కూటమి నేతలకు ఎన్నికల్లో గెలవడం చేతకాక పోలీసు లను అడ్డుపెట్టుకుంటున్నారు. ఎన్ని ఇబ్బందు లు పెడతారో పెట్టండి. మా ప్రభుత్వం వచ్చాక పరిస్థితులు ఎలా ఉంటాయో ఊహించుకోండి” అంటూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

పులివెందుల పంచాయతీ నామినేషన్లపై హైకోర్టు ఆదేశాలు... బీటెక్ రవి స్పందన



పులివెందుల:పులివెందుల నియోజకవర్గంలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ల వ్యవహారంలో తెలుగుదేశం పార్టీ, వైసీపీ మధ్య మాటల యుద్ధం తీవ్రమైంది. పులివెందులలో వైసీపీ రాజకీయ డ్రామాలకు కాలం చెల్లిందని టీడీపీ సీనియర్ నేత, పులివెందుల ఇన్‌చార్జ్ బీటెక్ రవి విమర్శించారు. వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నేతలు పులివెందులలో లేని సమస్యను సృష్టించి కోర్టులను, ఎన్నికల సంఘాన్ని తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. వేంపల్లి, చక్రాయపేట మండలాల్లోని 21 పంచాయతీల్లో తమ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అధికార పార్టీ నేతలు అడ్డుకుంటున్నారని వైసీపీ హైకోర్టును ఆశ్రయించింది. నామినే షన్ కేంద్రాలను కడపకు మార్చా లని, పోలీసు రక్షణ కల్పించాలని కోరింది. అయితే కేంద్రాలను మార్చేందుకు నిరాకరించిన న్యాయస్థానం, అభ్యర్థితో పాటు ఇద్దరు ప్రతిపాదకులు (1+2) లోపలికి వెళ్లేలా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు రక్షణ కల్పించాలని ఆదేశించింది.ఈ పరిణామాలపై స్పందించిన బీటెక్ రవి. ఈ ప్రాంతంలో ఏదో జరిగిపోతోం దని సాక్షి ఛానల్, వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కోర్టు ఆర్డర్ రాత్రి 8 గంటల సమయంలో రాగా, అంతకుముందే సాయంత్రం 5 గంటలకే 13 మంది ఎలాంటి అడ్డంకులు లేకుండా నామినేషన్లు దాఖలు చేశారని ఆయన పేర్కొన్నారు. దీన్నిబట్టే వారు కోర్టులను ఎలా తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థమవుతోందని అన్నారు.

దాల్మియా కేసులో ఈడీ చార్జ్ షీట్ దాఖలు – ఇక మిగిలింది భారతి సిమెంట్స్ వ్యవహారమే

అమరావతి :జగన్ అక్రమాస్తుల వ్యవహారంలో ఎట్టకేలకు ఈడీ 10వ ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేసింది. దాల్మియా సిమెంట్స్‌కు సున్నపురాయి నిక్షేపాల కేటాయింపులో నిబంధనల ఉల్లంఘన, అక్రమ మార్గాల్లో నిధుల మళ్లింపు, పెట్టుబడుల వ్యవహారంపై ఈడీ ప్రత్యేక హోదా ఉన్న సీబీఐ ప్రధాన న్యాయస్థానంలో అభియోగపత్రం సమర్పించింది. ఇందులో ప్రధాన నిందితుడిగా జగన్‌తోపాటు విజయసాయిరెడ్డి, దాల్మియా తదితరులను చేర్చింది. హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ 2011లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కూడా ఈసీఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది.ఇందులో భాగంగా సీబీఐ 11 అభియోగపత్రాలు దాఖలు చేయగా, ఈడీ 9 కేసుల్లో మాత్రమే వేసింది. దాల్మియా, భారతి సిమెంట్స్‌లపై అభియోగపత్రాలను దాఖలు చేసినప్పటికీ సాంకేతిక అభ్యంతరాలతో కోర్టు వాటిని వెనక్కి పంపింది. కాగా దాల్మియా కేసులో అభ్యంతరాలను సరిదిద్ది ఈడీ మరోసారి అభియోగపత్రం దాఖలు చేసింది. ప్రస్తుతం ఇది కోర్టు పరిశీలనలో ఉంది. అన్ని పత్రాలపై న్యాయస్థానం సంతృప్తి చెందితే విచారణ నిమిత్తం నిందితులకు సమన్లు జారీ చేయనుంది.అడ్డదారుల్లో సున్నపు రాయి లీజులు : వైఎస్సార్ కడప జిల్లా మైలవరం మండలం తలమంచిపట్నం, నవాబ్‌పేటలో 407 హెక్టార్లలో సున్నపు రాయి లీజులను అప్పటి వైఎస్సార్ ప్రభుత్వం అడ్డదారుల్లో కట్టబెట్టినందుకు ప్రతిఫలంగా దాల్మియా సిమెంట్స్ రూ.95 కోట్ల ముడుపులను పెట్టుబడుల పేరుతో జగన్ కంపెనీల్లోకి



మళ్లించిందని దర్యాప్తులో ఈడీ తేల్చింది. భారతి సిమెంట్స్‌లో దాల్మియా వాటాలను ఫ్రెంచి కంపెనీకి విక్రయించడంతో రూ.146.58 కోట్లు వచ్చాయి. అందులో లాభంపై పన్ను మినహాయించి మిగిలిన సొమ్ము రూ.139 కోట్లు ముందుగా కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా జగన్‌కు హవాలా మార్గంలో అందజేసే ప్రయత్నాలు జరిగాయని వెల్లడించింది.ఐటీ విభాగం స్వాధీనం చేసుకున్న పెన్‌డ్రైవ్ ద్వారా సేకరించిన సమాచారం మేరకు రూ.55 కోట్లు హవాలా రూపంలో అందజేసిందని తెలిపింది. దాల్మియాకు ఇచ్చిన లీజుల్లో రూ.704 కోట్ల విలువైన సున్నపురాయి తవ్వినట్లు ఈడీ తేల్చింది. లీజులు దక్కించుకోవడంలో భాగంగా సజ్జల కుటుంబసభ్యులు డైరెక్టర్లుగా ఉన్న ఈశ్వర్ సిమెంట్స్‌కు చెల్లించిన రూ.2.14 కోట్లు మనీలాండరింగ్‌లో భాగమేనని పేర్కొంది. ఈ కేసుల్లో ఇప్పటికే జగన్ సంస్థలు, దాల్మియా సిమెంట్స్‌కు చెందిన భూములను జప్తు చేసింది.భారతి సిమెంట్స్ వ్యవహారమే మిగిలింది : జగన్ కేసుల్లో సీబీఐ దాఖలు చేసిన 11 కేసులకుగాను ఈడీ 10 కేసుల్లో అభియోగపత్రాలు దాఖలు చేసింది. ఇక భారతి సిమెంట్స్ వ్యవహారమే మిగిలింది. భారతి సిమెంట్స్‌కు కడప జిల్లాలో 2,037 ఎకరాల లీజును కట్టబెట్టడంలో అధికారులు రాజభక్తి చాటుకున్నారని ఈడీ తేల్చింది. ఇక్కడ లీజు కోసం అంబుజా సిమెంట్స్ ముందే దరఖాస్తు చేసుకున్నా దాన్ని తప్పించి భారతి సిమెంట్స్‌కు ఇచ్చారు. కడప జిల్లా ఎర్రగుంట్ల, తిప్పలూరు, టి.సుంకేశుల గ్రామాల పరిధిలో సున్నపురాయి నిల్వలను గుర్తించి అంబుజా సిమెంట్స్ ప్రాస్పెక్టింగ్ లీజు పొంది కార్యకలాపాలు మొదలుపెట్టింది.దీన్ని పొడిగించాలన్న దరఖాస్తును అప్పటి వైఎస్ ప్రభుత్వం పక్కన పెట్టి కుమారుడి కంపెనీకి అడ్డదారుల్లో కట్టబెట్టింది. లీజులతోపాటు ఓబీసీ బ్యాంకు నుంచి పొందిన రుణం, పైసా పెట్టుబడి లేకుండా రూ.446 కోట్లు కొల్లగొట్టిన వైనాన్ని సీబీఐ, ఈడీలు అభియోగపత్రాల్లో పేర్కొన్నాయి. దీనిపై 2018లోనే ఈడీ జగన్, భారతిరెడ్డిలతోపాటు 19 మందిపై ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేసినా కొన్ని అభ్యంతరాలతో తిరస్కరించడంతో ఈడీ వాటిని సవరించి త్వరలో దాఖలు చేయనుంది.

ఏపీలో మూడో విడత పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

విజయవాడ, నవంబర్ 19: ఆంధ్రప్రదేశ్‌లో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అనిల్ చంద్ర పునేఠా గురువారం నాడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. రాష్ట్రంలోని 25 జిల్లాల పరిధిలోని ఎంపిక చేసిన మండలాల్లోని గ్రామ పంచాయతీలకు మూడో విడతలో ఎన్నికలు జరుగనున్నాయి. ఈ విడతలో ఆయా గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు, సర్పంచ్ పదవులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఈ నెల 13న మొదటి విడత, 16న రెండో విడత నోటిఫికేషన్లు విడుదలై ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది.ఎన్నికల షెడ్యూల్ నవంబర్ 21న రిటర్నింగ్ అధికారులు ఫారమ్-1లో ఎన్నికల నోటీసు జారీ చేయడంతో పాటు వార్డు వారీగా ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తారు.నవంబర్ 21 నుంచి 23వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ(ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు)నవంబర్ 24న నామినేషన్ల పరిశీలన (ఉదయం 8:00 గంటల నుంచి)నవంబర్ 25న తిరస్కరణకు గురైన నామినేషన్ల సంబంధిత ఆర్డీఓ వద్ద అప్పీలు (సాయంత్రం 5:00 గంటల



వరకు)నవంబర్ 26న అప్పీలేట్ అధికారులు ఆయా అప్పీళ్లపై పరిష్కరిస్తారునవంబర్ 27న నామినేషన్ల ఉపసంహరణ (మధ్యాహ్నం 3:00 గంటల వరకు గడువు)నవంబర్ 27న పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ (మధ్యాహ్నం 3:00 గంటల తర్వాత)డిసెంబర్ 2న పోలింగ్ (ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు)డిసెంబర్ 2న పోలింగ్ ముగిసిన రోజునే ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన (మధ్యాహ్నం 2:00 గంటల నుంచి)ఫలితాలు వెలువడిన రోజే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తారు. ఒకవేళ ఆరోజు వీలుకాకపోతే సెలవు దినమైనా మరుసటి రోజు తప్పనిసరిగా ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. ఎక్కడైనా రీపోలింగ్ అవసరమైతే డిసెంబర్ 3న ఉదయం 7:00 నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు పోలింగ్ నిర్వహించి, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి కౌంటింగ్ నిర్వహిస్తారు. నిబంధనలు ఉ జిల్లాల వివరాలుకోర్టు స్టే ఉత్తర్వులు ఉన్నా, పరిపాలనా, న్యాయపరమైన అడ్డంకులు ఉన్న ఆయా పంచాయతీలు లేదా పదవులకు ఎన్నికల నోటీసు జారీ చేయవద్దని కలెక్టర్లకు ఎజరగనున్నాయి.తూర్పు గోదావరి, కాకినాడ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్.టి.ఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని ఎంపిక చేసిన మండలాల్లో పోలింగ్ జరగనుంది.మార్కాపురం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, నంద్యాల జిల్లాల్లోని పలు మండలాలకు నోటిఫికేషన్ వర్తిస్తుంది.

ఎన్నికలను వాయిదా వేయించేందుకు జగన్ కుట్రలు పన్నారు: ఎంపీ కలిశెట్టి



అమరావతివైసీపీ అధినేత జగన్ పై విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రౌడీ మూకలను ప్రోత్సహించి, అల్లర్లు సృష్టించడం ద్వారా ఎన్నికలను వాయిదా వేయించాలని జగన్ కుట్రలు పన్నారని ఆయన ఆరోపించారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్ద ఎత్తున దౌర్జన్యాలు, అక్రమాలు జరిగాయని ఎంపీ కలిశెట్టి పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో ఎన్నికలు ఎంతో ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని, దీనిని చూసి ప్రజలు హర్షిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రజలు శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకుంటుంటే, ఓర్వలేక ప్రత్యర్థి పార్టీ అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు.జగన్ బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొని ఆంధ్రప్రదేశ్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఎంపీ ఆరోపించారు. ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇదే సమావేశంలో, విశాఖపట్నంలో సీఐఐ పెట్టుబడుల సదస్సు విజయవంతం కావడంపై ఎంపీ హర్షం వ్యక్తం చేశారు.

నెల్లూరులో ఎంపీపీ ఎన్నిక వాయిదా.. ఎంపీ గురుమూర్తియే కారణమంటూ టీడీపీ ఆరోపణలు



నెల్లూరు, నవంబర్ 19: జిల్లాలోని వెంకటగిరి ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది. తిరుపతి ఎంపీ గురుమూర్తి జోక్యం వల్లనే ఎన్నిక వాయిదా పడిందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో టీడీపీ, వైసీపీ నేతల మధ్య తీవ్ర వాగ్వాదం తలెత్తడంతో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళితే..జిల్లాలోని వెంకటగిరి నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 8 ఎంపీటీసీ స్థానాలుండగా.. టీడీపీ, వైసీపీలు నాలుగు చొప్పున సమాన బలాన్ని కలిగి ఉన్నాయి. దీంతో ఎంపీపీ ఎన్నిక విషయంలో అసందిగ్ధత నెలకొంది. రెండు పార్టీలకు సమాన బలం ఉండడం వల్ల.. ఏ పార్టీకి చెందిన వారు ఎంపీపీ అవుతారన్న ఉత్కంఠ నెలకొన్న నేపథ్యంలో.. వైసీపీ ఎంపీటీసీ ఒకరు.. టీడీపీకి మద్దతు ఇచ్చేందుకు అంగీకరించారు. ఈ క్రమంలో ఎంపీపీగా తమ అభ్యర్థే గెలుస్తారని టీడీపీ శ్రేణులు ధీమాగా ఉండగా.. ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది.మద్దతు ఇస్తానన్న వైసీపీ ఎంపీటీసీ వెనుకడుగు వేశారు. దీంతో టాస్ వేయాల్సిందిగా రిటర్నింగ్ అధికారి ఇరువర్గాలను కోరారు. కానీ టాస్ వేయడానికి టీడీపీ శ్రేణులు అంగీకరించలేదు. దీంతో ఎంపీపీ ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. కాగా..భయభ్రాంతులకు గురిచేశారని.. అందుకే ఆయన వెనుకడుగు వేశారని టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎంపీ గురుమూర్తి, టీడీపీ ఎంపీటీసీల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

వైద్య విద్యలో యువతుల ముందంజ.. సీఎం చంద్రబాబు హర్షం

అమరావతి, నవంబర్ 19: ఏపీలో వైద్య విద్యలో యువతులు ఎక్కువ సీట్లు దక్కించుకోవడంపై సీఎం చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్యారంగంలో యువతులు ముందుండటం గర్వకారణమన్నారు. రాష్ట్ర కోటా కింద కేటాయించిన మొత్తం ఎంబీబీఎస్ సీట్లలో 61.34 శాతం సాధించి, 38.66 శాతం వాటా కలిగిన పురుష విద్యార్థులను అధిగమించిన విద్యార్థినులకు అభినందనలు తెలియజేశారు. ఇది వారి ప్రతిభ, పట్టుదల, పెరుగుతున్న ఆకాంక్షలకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డ కలలు కనడానికి, సాధించడానికి, నాయకత్వం వహించేందుకు సమాన అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ఎక్స్‌లో సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు.ఏపీలో ఎంబీబీఎస్ సీట్లలో అమ్మాయిలదే పైచేయి 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ఏపీలో రాష్ట్ర కోటా ఎంబీబీఎస్ (వీడీడీఓ) సీట్లలో 61.34 శాతం సీట్లను విద్యార్థినిలు కైవసం



చేసుకున్నారు. రాష్ట్ర కోటా కింద ఉన్న మొత్తం 6,937 ఎంబీబీఎస్ సీట్లలో 6,929 సీట్లు భర్తీ కావడంతో 99.88 శాతం అడ్మిషన్లతో ప్రవేశాల ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. మొత్తం రాష్ట్ర కోటా సీట్లలో అమ్మాయిలు 4,250 సీట్లు (61.34%) సాధించగా, అబ్బాయిలు 2,679 సీట్లు (38.66%) పొందారు. కన్వీనర్ కోటాలోని మొత్తం 4,581 సీట్లు (ప్రభుత్వ కళాశాలల్లో 2,631, ప్రైవేట్ కళాశాలల్లో 1,950) పూర్తిగా భర్తీ అవగా.. ఇందులో 62.39 శాతం సీట్లను విద్యార్థినిలే దక్కించుకున్నారు. మేనేజ్‌మెంట్ కోటాలో 2,356 సీట్లకు గానూ 2,348 సీట్లు భర్తీ కాగా, ఇందులోనూ 59.28 శాతంతో అమ్మాయిలదే పైచేయిగా నిలిచింది.ఏపీలోని మొత్తం 7,465 ఎంబీబీఎస్ సీట్లలో 528 సీట్లను ఆల్ ఇండియా కోటాకు కేటాయించారు. ఎన్ఎంసీ () అనుమతితో నిర్వహించిన స్పెషల్ స్ట్రే వేకెన్సీ కౌన్సెలింగ్‌లో మిగిలిన 69 ఎన్ఆర్ఐ () కేటగిరీ సీట్లలో 61 భర్తీ కాగా, కేవలం 8 సీట్లు మాత్రమే ఖాళీగా మిగిలాయి. పాడేరు, విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మిగిలిన సీట్లను సెల్ఫ్ ఫైనాన్సింగ్ సీట్లుగా మార్చడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 100 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. కొత్తగా ఏర్పాటైన పిడుగురాళ్ల వైద్య కళాశాలలోని 22 కన్వీనర్ కోటా సీట్లు మూడో విడత కౌన్సెలింగ్ నాటికే పూర్తిగా నిండిపోయాయి. తుది అడ్మిషన్ల నివేదికను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం () సమర్పించింది.

సూర్యోదయానికి ముందే నదీస్నానం- ఎంత పుణ్యఫలమో తెలుసా?



పరమ పవిత్రమైన కార్తిక మాసంలో నదీస్నానం, దీపారాధన, దీపదానం, శివారాధన, విష్ణు సహస్రనామ పారాయణ, సాలగ్రామ దానం, వనభోజనాలు వంటి సత్కర్మలు ఆచరించడం వల్ల మోక్షాన్ని పొందవచ్చునని స్కంద పురాణం తెలుపుతోంది. అయితే వీటన్నింటిలోకి ప్రధానమైనది నదీస్నానం. సనాతన ధర్మశాస్త్రం నదీస్నానానికి ఎందుకంత ప్రాధాన్యం ఇచ్చింది? కార్తిక మాసంలో నదీస్నానం చేయడం వలన కలిగే పుణ్యఫలం ఏమిటి? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

నదీజల్లాలో హరిఅంశ

విష్ణువుతో సమానమైన దైవం, గంగతో సమానమైన తీర్థం, కార్తిక మాసంతో సమానమైన మాసం లేదని మహర్షులు చెపుతున్నారు. శివకేశవులిద్దరికీ ప్రీతిపాత్రమైన కార్తికం నెల రోజులూ ఎంతో పవిత్రమైనవి. కార్తిక మాసంలో తిథి, వారం, నక్షత్రంతో సంబంధం లేకుండా మొదటి రోజు నుంచి సూర్యోదయానికి ముందే నదీస్నానం చేయడం శ్రేష్ఠమైనది. ఈ మాసంలో గోష్పాదమంత జలప్రదేశంలో కూడా అనంతశయనుడు అయిన శ్రీమహావిష్ణువు నివశించి ఉంటాడని అంటారు. అందుకే చివరకు గోపాదం మునిగేంత నీటి కుంటలో అయినా సరే, కార్తిక స్నానం చేయడం శ్రేష్ఠమని శాస్త్రాలు చెబుతున్నాయి. కార్తిక మాసంలోనే నదీస్నానం చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో చూద్దాం.

ఔషధీ తత్వంతో విరాజిల్లే నదీమతల్లులు

శరదృతువులో వచ్చే ఆశ్వయుజ కార్తిక మాసాల్లో నదీ ప్రవాహంలో ఔషధాల సారం ఉంటుంది. ఇదే సమయంలో అగస్త్య నక్షత్రం ఉదయించడం వల్ల దోషరహితమైన శరదృతువులోని పవిత్ర జలాన్ని 'హంసోదకం' అని అంటారు. మనలోని శారీరక, మానసిక రుగ్మతలను తొలగించి ఆయుష్షును, ఆరోగ్యాన్ని ప్రసాదించే కార్తిక ఉషోదయ స్నానం ఇటు ఆధ్యాత్మికంగా, అటు ఆరోగ్యపరంగా పవిత్రమైనది.

హంసోదక స్నానం

కార్తిక మాసంలో సూర్యోదయానికి ముందే ప్రవహించే పవిత్ర నదీజలాల్లో ఉదరభాగం మునిగేలా స్నానం ఆచరిస్తే ఉదర సంబంధమైన పైత్య ప్రకోప వ్యాధులు నయమవుతాయని శాస్త్రం చెబుతోంది. ఈ విధంగా ఆచరించే స్నానాన్ని హంసోదక స్నానం అంటారు.

నదీస్నానం విధివిధానాలు

కార్తిక మాసంలో నదీస్నానం సమయంలో ఆచరించాల్సిన విధివిధానాల గురించి చూద్దాం. సూర్యోదయానికి ముందే నదీతీరానికి చేరుకోవాలి. నదీస్నానం చేసే ముందు ఇంట్లోనే కాలకృత్యాలు తీర్చుకుని స్నానం చేసి పవిత్రమై రావాలి. అంతేకాని నదీతీరాల్లో దంతధావనం చేయడం, బట్టలు ఉతకడం వంటి పనులు చేయరాదు. పరిశుభ్రమైన శ్వేత వస్త్రాలు ధరించి నదీస్నానం చేయడం శ్రేష్ఠం. నదిలో దిగేముందు ఒడ్డు నుంచి కొంత మట్టిని తీసుకుని గుప్పిట్లో ఉంచుకోవాలి. నదీజల్లాలోకి దిగగానే ఆ మట్టిని ముందుగా నీటిలో కలపాలి. తరువాత రెండు చేతులతో ముక్కు, చెవులను ఒక క్రమ పద్ధతిలో మూసుకుని మూడుసార్లు మునగాలి. దోసిలితో నది జలాలను తీసుకుని సూర్యునికి మూడుసార్లు అర్ఘ్యం సమర్పించాలి.

యక్ష తర్పణం

కార్తిక మాసంలో నదీస్నానం చేసే సమయంలో "తులా రాశింగతే సూర్యే, గంగా త్రైలోక్యపావనీ ! నిర్విఘ్నం కురుమే దేవ దామోదర నమోస్తు తే!!"అనే మంత్రం జపిస్తూ, ప్రవాహానికి ఎదురుగా, వాలుగా, తీరానికి పరాఙ్ముఖంగా స్నానం చేసి కుడిచేతి బొటనవేలితో నీటిని తీసుకుని, మూడు దోసిళ్ల నీళ్లు తీరం వైపు చల్లి, తీరం చేరుకొని, కట్టుబట్టల కొనలను నీళ్లు కారిపోయేలా పిండాలి. దీన్నే యక్షతర్పణం అని అంటారు. అనంతరం అలాగే తడి వస్త్రాలతో నదిలో దీపాలను విడిచి పెట్టాలి. కుదిరితే నదీతీరంలో పితృదేవతలకు తర్పణాలు విడిచి పెట్టడం మంచిది.

కార్తిక స్నానఫలం

కార్తిక మాసంలో ప్రవహించే నదిలో నదీ స్నానం ఆచరిస్తే, 96 ఏళ్ల పాటు గంగానది స్నానం చేసిన విశేష ఫలితం కలుగుతుంది. ఇక కార్తిక మాసంలో గంగానదిలో స్నానం చేస్తే వచ్చే ఫలాన్ని దేవతలు కూడా గణించలేరంట! కొన్ని వేల అశ్వమేధ యాగాలు చేసిన ఫలం కార్తిక మాసంలో గంగా స్నానం చేయడం వలన లభిస్తుంది. కార్తిక మాసంలో నదీస్నానం చేయడం వలన అటు ఏడు తరాలు, ఇటు ఏడు తరాలు తరిస్తాయని పురాణాలు చెబుతున్నాయి.

ఆధ్యాత్మికమే కాదు ఆరోగ్యం కూడా!

శీతాకాలం ఆరంభంలో వచ్చే కార్తిక మాసంలో సూర్యోదయానికి ముందు చేసే స్నానం శరీరాన్ని చలికి అలవాటు పడేలా చేస్తుంది. వర్షాకాలం తర్వాత నదీ జలాలు మూలికా విశేషాలతో, ఖనిజాలతో కూడి ఆరోగ్యదాయకంగా ఉంటాయి. ముఖ్యంగా శరదృతువులో నదీజలాల్లో విశేషమైన ఔషధీ గుణాలు ఉంటాయి. అందుకే ఈ మాసంలో ఒక్క రోజు నదీస్నానం చేసిన సరే ఏడాది మొత్తం శరీరం దృఢంగా, రోగ రహితంగా

నాలుగేళ్ల గ్యాప్ తర్వాత 'వర్టస్' ఫేస్‌లిఫ్ట్ వెర్షన్- లాంచ్ డేట్ ఫిక్స్?



భారత ఆటోమొబైల్ మార్కెట్‌లో మిడ్-సైజ్ సెడాన్ విభాగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వోక్స్‌వ్యాగన్ వర్టస్ (ఇప్పుడు సరికొత్త హంగులతో రాబోతోంది. వోక్స్‌వ్యాగన్ ఇండియా 2026 డిసెంబర్ 11న ఈ వర్టస్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్?ను విడుదల చేయనున్నట్లు నివేదికలు వెలువడుతున్నాయి. 2022లో తొలిసారిగా మార్కెట్‌లోకి అడుగుపెట్టిన ఈ మిడ్‌సైజ్ సెడాన్‌కు ఇదే మొదటి మిడ్-లైఫ్ సైకిల్ అప్‌డేట్.డిజైన్ ఁ ఎక్స్?టీరియర్ మార్పులు: కంపెనీ ఇప్పటికే ఈ కొత్త మోడల్ ఎక్స్‌టీరియర్ (బాహ్య) రూపాన్ని అధికారికంగా వెల్లడించింది. వర్టస్ ఫేస్‌లిఫ్ట్ ముందు భాగంలో (ఫ్రంట్ ప్రొఫైల్) ఆకర్షణీయమైన మార్పులు చేశారు. ఇందులో కొత్త ాజుఱ ఫాగ్ ల్యాంప్‌లు, డైమండ్-ప్యాటర్న్ లోయర్ ఎయిర్ ఇన్‌టేక్‌తో కూడిన కొత్త ఫ్రంఎాయిస్ అసిస్టెంట్ ఫీచర్లను జత చేయనున్నారని సమాచారం. వీటితో పాటు, కారులో ూజ కూలింగ్ పనితీరును మరింత మెరుగుపరిచేందుకు ఎఎూజ యూనిట్‌లో వేరియబుల్-జియోమెట్రీ కంప్రెసర్‌ను కూడా చేర్చనున్నట్లు అంచనా.ఇంజిన్ వివరాలు: ఇంజిన్ విషయానికి వస్తే, వర్టస్ ఫేస్‌లిఫ్ట్ పాత మోడల్‌లో ఉన్న సుపరిచితమైన 1.0-లీటర్, 1.5-లీటర్ డైరెక్ట్-ఇంజెక్షన్ టర్బో-పెట్రోల్ ఇంజిన్లతోనే కొనసాగే అవకాశం ఉంది. అయితే, గేర్‌బాక్స్ ఆప్షన్లలో ఒక కీలక మార్పు జరగనుంది. 1.0-లీటర్ ఇంజిన్‌కు కొత్తగా 8-స్పీడ్ టార్క్-కన్వర్టర్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ (ూ) జత చేయనున్నట్లు తెలుస్తోంది. దీనితో పాటు 6-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్ ఆప్షన్ కూడా యథాతథంగా కొనసాగుతుందని భావిస్తున్నారు. ఇక శక్తివంతమైన 1.5-లీటర్ ట్ బంపర్‌ను అందించారు. ఫ్రంట్ గ్రిల్‌ను కూడా కొద్దిగా సవరించారు. సైడ్ ప్రొఫైల్ విషయానికొస్తే, కారుకు స్పోర్టీ లుక్ ఇచ్చేలా కొత్త 16-అంగుళాల గ్లాస్-బ్లాక్ అల్లాయ్ వీల్స్‌ను జత చేశారు. స్పోర్టీ వేరియంట్‌లలో వచ్చే ఎరుపు రంగు '+' బ్యాడ్జ్‌లను అలాగే కొనసాగించినప్పటికీ, పాత మోడల్‌లో ఫ్రంట్ ఫెండర్లపై ఉన్న ఈ బ్యాడ్జ్‌లను ఇప్పుడు ఫ్రంట్ డోర్లకు మార్చారు. కారు ముందు బంపర్‌పై కొత్తగా ఫ్రంట్ పార్కింగ్ సెన్సార్లు, కెమెరా పాడ్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీన్నిబట్టి ఈ ఫేస్‌లిఫ్ట్ మోడల్‌లో కీలక భద్రతా ఫీచర్లయిన 360-డిగ్రీ కెమెరా సెటప్, ఫ్రంట్ పార్కింగ్ సెన్సార్లను పరిచయం చేస్తున్నట్లు అర్థమవుతోంది.ఇంటీరియర్ డిజైన్: ఇంటీరియర్ లేఅవుట్ మొత్తం పాత మోడల్ తరహాలోనే కొనసాగుతుందని భావిస్తున్నారు. అయితే ప్రీమియం అనుభూతి కోసం కొత్త సీట్ అప్హోల్స్టరీ, మెరుగైన ట్రిమ్ మెటీరియల్స్‌ను ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది.ఇటీవల టైగన్ ఫేస్‌లిఫ్ట్‌లో కనిపించిన తరహాలోనే, వర్టస్‌లోనూ కీలక టెక్నాలజీ అప్‌డేట్‌లు రాబోతున్నాయి. ఇందులో భాగంగా ఇప్పుడు భారీ 10.25-అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే అందించే అవకాశం ఉంది. ఇక 10.1-అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ టచ్‌స్క్రీన్ పరిమాణంలో ఎలాంటి మార్పు లేకపోయినప్పటికీ, సరికొత్త యూజర్ ఇంటర్‌ఫేస్ (ఖ×), ూ× వాయిస్ అసిస్టెంట్ ఫీచర్లను జత చేయనున్నారని సమాచారం. వీటితో పాటు, కారులో ూజ కూలింగ్ పనితీరును మరింత మెరుగుపరిచేందుకు ఎఎూజ యూనిట్‌లో వేరియబుల్-జియోమెట్రీ కంప్రెసర్‌ను కూడా చేర్చనున్నట్లు అంచనా.ఇంజిన్ వివరాలు: ఇంజిన్ విషయానికి వస్తే, వర్టస్ ఫేస్‌లిఫ్ట్ పాత మోడల్‌లో ఉన్న సుపరిచితమైన 1.0-లీటర్, 1.5-లీటర్ డైరెక్ట్-ఇంజెక్షన్ టర్బో-పెట్రోల్ ఇంజిన్లతోనే కొనసాగే అవకాశం ఉంది. అయితే, గేర్‌బాక్స్ ఆప్షన్లలో ఒక కీలక మార్పు జరగనుంది. 1.0-లీటర్ ఇంజిన్‌కు కొత్తగా 8-స్పీడ్ టార్క్-కన్వర్టర్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ (ూ) జత చేయనున్నట్లు తెలుస్తోంది. దీనితో పాటు 6-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్ ఆప్షన్ కూడా యథాతథంగా కొనసాగుతుందని భావిస్తున్నారు. ఇక శక్తివంతమైన 1.5-లీటర్ ఇంజిన్‌కు ఎప్పటిలాగే 7-స్పీడ్ ణజు (డ్యూయల్-క్లచ్ ట్రాన్స్‌మిషన్) గేర్‌బాక్స్ అందుబాటులో ఉంటుంది.ధర ఎంత ఉండొచ్చు?: ప్రస్తుతం మార్కెట్లో ఉన్న వర్టస్ ధర రూ. 10.71 లక్షల నుంచి రూ. 19.20 లక్షల వరకు ఉండగా, ఫేస్‌లిఫ్ట్ వెర్షన్ ధర దీని కంటే కొంచెం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.మార్కెట్లో దీని ప్రత్యర్థులు: ఈ కొత్త వర్టస్ ఈ ఏడాది ఫేస్‌లిఫ్ట్ అప్?డేట్ అందుకున్న స్కోడా స్లావియా (రూ. 10 లక్షల నుంచి రూ. 18.29 లక్షలు), హ్యుందాయ్ వెర్నా (రూ. 10.99 లక్షల నుంచి రూ. 18.31 లక్షలు), హోండా సిటీ (రూ. 12 లక్షల నుంచి రూ. 21.36) వంటి మోడళ్లతో తలపడనుంది.

చలికాలంలో పెదాలు 'డ్రై' గా మారుతున్నాయా? - ఈ సహజ పద్ధతులతో సమస్య సాల్వ్?!



ముఖ సౌందర్యాన్ని రెట్టింపు చేయడంలో పెదవులు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఎందుకంటే ఇవి ఆరోగ్యంగా ఉంటేనే అందంగా కనిపిస్తారు. అంతేకాకుండా పెదాల అందం గురించి కూడా ఎంతో మంది కవులు వర్ణించారు. ఇంతవరకు బానే ఉన్నా కొంతమందికి పెదాలు పొడిబారుతుంటాయి. ముఖ్యంగా చలికాలంలో ఈ సమస్య ఎక్కువ. అందుకే దీని నుంచి రిలీఫ్? పొందేందుకు లిప్ బామ్, పెట్రోలియం జెల్లీ వంటి వాటిని తరచుగా వాడుతుంటారు. అయితే వీటితో పాటు కొన్ని సహజ చిట్కాలు పాటించడం వల్ల పెదాలు తేమను సంతరించుకోవడంతో పాటు మంచి రంగులో కూడా కనిపిస్తాయంటున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.దానిమ్మ రసంతో: పొడి బారిన పెదాలకు తేమనందించేందుకు దానిమ్మ రసం ఎఫెక్టివ్?గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో చెంచా తేనె, అరచెంచా దానిమ్మ రసాన్ని మిక్స్? చేసి పెదవులకు అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి, అనంతరం నీటితో శుభ్రం చేసుకొని వెంటనే లిప్ బామ్ రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల అధరాల్లో తేమ ఎక్కువసేపు నిలిచి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే తేనెలోని గుణాలు పెదాలకు తేమనందిస్తే.. దానినీటితో శుభ్రం చేసుకొని వెంటనే లిప్ బామ్ మ్మ రసం వల్ల పెదాలకు గులాబీ మెరుపు వస్తుందంటున్నారు. పంచదార స్క్రబ్?: పొడిబారిన పెదాల చర్మంపై మృతకణాలు ఎక్కువగా ఉంటాయని.. వాటిని రిమూవ్? చేసుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. అందుకోసం స్క్రబ్ ఉ య ొ ా గ వ డ ు త ు ం ద ని వివరిస్తున్నారు. పంచదార, తేనె, ఆలివ్ ఆయిల్, పెట్రోలియం జెల్లీని చెంచా చొప్పున సమాన భాగాలుగా తీసుకోవాలి. ఈ క్రమంలో ముందుగా ఒక బౌల్‌లో తేనె, పంచదార వేసి బాగా మిక్స్? చేసి, అందులో ఆలివ్ నూనె, తర్వాత పెట్రోలియం జెల్లీ వేసి మిక్స్ చేసుకోవాలి. అనంతరం ఈ మిశ్రమం కొద్దిగా తీసుకొని దాంతో పెదవులపై మృదువుగా మసాజ్? చేసుకుని.. కాసేపటి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకొని వెంటనే లిప్‌బామ్ రాసుకోవాల ంటున్నారు. ఫలితంగా నిర్జీవమైన పెదాలు తేమగా, మృదువుగా మారతాయి ంటున్నారు. ఈ ప్రక్రియను వారానికి రెండుసార్లు చేయడం వల్ల మెరుగైన ఫలితం ఉంటుంద ంటున్నార ు. గులాబీ రేకులతో: గులాబీ రేకులు ఉపయోగించి కూడా పొడి బారిన పెదాలకు తిరిగి జీవం తీసుకురావొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం కొన్ని గులాబీరేకులను పచ్చిపాలలో కొన్ని గంటల పాటు నానబెట్టాలి. తర్వాత వాటిని మెత్తని పేస్ట్?లా చేసుకుని రోజుకి మూడు నుంచి నాలుగుసార్లు పెదాలకు అప్లై చేసుకోవాలంటున్నారు. ఇలా చేయడం వల్ల లిప్స్? స్మూత్?గా మారడంతో మంచి కలర్?లో కనిపిస్తాయంటున్నారు.పాలమీగడ: ఇందులో ఉండే కొవ్వు పదార్థాలు పెదాలకు మంచి మాయిశ్చరైజర్‌గా పనిచేసా యని.. అలాగే మారుస్తాయంటున్నారు. అయితే, ఈ ఫలితాన్ని పొందడం కోసం పాలమీగడను పెదవులకు రాసి కాసేపు ఆరనిచ్చి.. ఆ తర్వాత గోరువెచ్చని నీటిలో ముంచిన దూదితో తుడిచేస్తే సరిపోతుందంటున్నారు. ా క్రమం తప్పకుండా చేస్తే ఫలితం ఉంటుందంటున్నారు.

అవసరం ఉన్నప్పుడే గుర్తొస్తారు - వాడుకొని వదిలేసే 'ఫేక్ ఫ్రెండ్స్‌ను' కనిపెట్టండిలా!

స్నేహితులందరూ ఒకేలా ఉండరు. మన మంచితనాన్ని, నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని స్వార్థంతో ఆడుకునే వాళ్లూ ఉంటారు. పని ఉన్నప్పుడు నువ్వే నా సర్వస్వం అని, అవసరం తీరగానే నువ్వెవరో నేనెవరో అన్నట్లు ప్రవర్తించే ఇలాంటి ఫేక్ ఫ్రెండ్స్?ను ఆదిలోనే కనిపెట్టడం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. మనల్ని వాడుకుని వదిలేసే వారి ప్రవర్తనను ముందే పసిగట్టి, పలు జాగ్రత్తలు తీసుకుంటే ఆ తర్వాత బాధపడాల్సిన అవసరం రాదంటున్నారు. మరి, అలాంటి వారిని ఎలా గుర్తించాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం.ఇలా వ్యవహరిస్తున్నారా? స్నేహితులు అంటే కష్టమొచ్చినా, కన్నీళ్లొచ్చినా ఒకరికొకరు అండగా నిలవాలి. కానీ తమ స్వార్థం కోసం అవతలి వారిని వాడుకొని వదిలేసే వ్యక్తిత్వం ఉన్నవారు, తమకు కావాల్సినప్పుడు మీరు అందుబాటులో ఉండాలనుకుంటారు. అదే మీకు ఏదైనా అవసరం వచ్చినప్పుడు మాత్రం వారు ముందుకు రాకుండా, సాకులు చెప్పి మరీ తప్పించుకుంటుంటారు.

ఆర్థిక ప్రయోజనాల కోసం ఫ్రెండ్స్?ను వాడుకునే వారూ లేకపోలేదంటున్నారు నిపుణులు. ఇదే విషయంలో మీకు అవసరం వస్తే మాత్రం వారు మొహం చాటేస్తుంటారు. అందుకే, ఫ్రెండే కదా తన దగ్గర ఉన్నప్పుడు ఇస్తుందిలే! అని ఎంతపడితే అంత ఇస్తే ముందు ముందు మీరే నష్టపోయే ప్రమాదం ఉంటుందంటున్నారు నిపుణులు.

ఎంతటి బెస్ట్ ఫ్రెండ్స్ అయినా సహాయం పొందినప్పుడు థ్యాంక్స్ చెప్పడం, మరో రకంగా సహాయపడడం ఇలా ఏదో ఒక రకంగా కృతజ్ఞత తెలుపుతుంటారు. కానీ ఇలాంటి కృతజ్ఞతా భావం స్వార్థపరుల్లో కొద్దిగానైనా కనిపించదట! అందుకే ఇలా మీతో అవసరం తీరిన తర్వాత మొహం చాటేసే వారికి, మరోసారి దూరంగా ఉంటే మంచిదని చెబుతున్నారు నిపుణులు. అయినా మొహమాటం లేకుండా మీ హెల్ప్ కోరితే 'నో' చెప్పడానికి వెనుకాడకూడదంటున్నారు.



అవతలి వ్యక్తిని వాడుకొని వదిలేసే స్వార్థపరులు ఎదుటివాళ్లు మంచి జాబ్?లో స్థిరపడ్డా, జీవితంలో అభివృద్ధి సాధిస్తున్నా, అంతెందుకు కాస్త మంచి దుస్తులు ధరించి ముస్తాబైనా ఓర్వలేకపోతారు. మాటలు, చేతలతో పరోక్షంగా వారి మూడ్‌ను చెడగొట్టే దాకా వదిలిపెట్టరంటున్నారు. ఇలా అవతలి వారు బాధ పడుతుంటే లోలోపల ఆనందిస్తారట.

ఆరోగ్యపరంగా, మానసికంగా, ఎమోషనల్‌గా ఎవరి లిమిట్స్ వారికుంటాయి. నిజమైన ఫ్రెండ్స్ అయితే మీ పరిమితుల్ని గౌరవిస్తారు. అదే స్వార్థపరులకు వీటితో సంబంధం ఉండదని చెబుతున్నారు. వారి అవసరాల కోసం మీ లిమిట్స్?ను లెక్కచేయకుండా మరీ మీ సహాయం కోసం బలవంతపెడతారం టున్నారు నిపుణులు.పిల్లలను ఇంట్లో ఒంటరిగా వదిలి వెళ్తున్నారా? - తల్లిదండ్రులుగా ఈ జాగ్రత్తలు తీసుకోవాల్సిందేముల్లును ముల్లుతోనే తీయాలి!ఇలాంటి వారి స్వార్థపూరిత ప్రవర్తన కేవలం మీ స్నేహబంధాన్ని మాత్రమే కాదు, మీకున్న ఇతర మంచి స్నేహాలను కూడా చెడగొడుతుందంటున్నారు నిపుణులు. అందుకే ఎదుటివారిలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తే, ఏమాత్రం ఆలోచించకుండా వారిని వీలైనంత దూరం పెట్టడమే మంచిదని సూచిస్తున్నారు.

స్నేహితులకు 'నో' చెప్పడం చాలా మందికి ఇబ్బందిగా అనిపించవచ్చు. కానీ, ఎదుటివారిలో స్వార్థపూరిత ధోరణి, మిమ్మల్ని అవసరానికి వాడుకొని వదిలేసే ప్రవర్తన వంటివి కనిపిస్తే మాత్రం 'ఇక మా వల్ల కాదని' మొహమ్మీదే చెప్పేయడం బెటర్ అంటున్నారు. అవతలి వ్యక్తి కేవలం స్వార్థంతో, తన అవసరాల కోసమే మీతో ఉంటున్నాడని మీకు అర్థమైతే వారి విషయంలో కొన్ని హద్దులు పెట్టుకోవడం మంచిదని సూచిస్తున్నారు నిపుణులు. ఇకపై వారికి ఆర్థికంగా, ఇతర విషయాల్లో సహాయపడకుండా ఉండాలన్న కఠినమైన రూల్స్ పెట్టుకోవాలంటున్నారు.

స్నేహంలో గౌరవం, ప్రాధాన్యత అనేవి ఇరువైపులా ఉండాలి. అలాకాకుండా మీ విషయాలను వారు లైట్? తీసుకుంటున్నప్పుడు, ఇకపై మీరూ వారి సమస్యలపై పెద్దగా ఆసక్తి చూపించవద్దు. కొన్నిసు. ఫచ్చినట్లవుతుంది. ఒకవేళ అప్పటికీ వారు మారకుండా స్వార్థంతోనే ఉంటే ఆ బంధానికి గుడ్? బై చెప్పేయడమే మంచిదని సూచిస్తున్నారు నిపుణులు.నిజమైన స్నేహితుల మధ్య ఎలాంటి దాపరికాలు ఉండవు. కానీ, మీ మంచితనాన్ని వాడుకునే స్వార్థపరుల ముందు మాత్రం మీ వ్యక్తిగత, కెరీర్ సంబంధిత విషయాలేవీ పంచుకోకపోవడమే బెటర్. ఇదీ ఒక రకంగా వారిని దూరం పెట్టడం లాంటిదే అంటున్నారు.

అఖిలేష్ అయోధ్య నుంచి నామినేషన్ వేస్తే నేనూ వేస్తా.. యోగి ఆదిత్యనాథ్ సవాల్



గోరఖ్‌పూర్ (ఉత్తరప్రదేశ్), నవంబర్ 19: అయోధ్య నుంచి ఎన్నికల్లో పోటీ చేయాలంటూ సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ విసిరిన సవాల్‌పై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఘాటుగా స్పందించారు. అఖిలేష్ యాదవ్ అయోధ్య నుంచి నామినేషన్ దాఖలు చేస్తే, తాను కూడా అక్కడి నుంచే పోటీ చేస్తానని బహిరంగ సవాల్ విసిరారు. గురువారం (నవంబర్ 19) గోరఖ్‌పూర్ లో జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ సమాజ్‌వాదీ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.అయోధ్యలో ముఖాముఖి పోరుకు సిద్ధం అయోధ్య నుంచి ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో అఖిలేష్ యాదవ్ చేసిన వ్యాఖ్యలకు యోగి కౌంటర్ ఇచ్చారు. 'మీరు అక్కడి నుంచి నామినేషన్ దాఖలు చేస్తే, నేను కూడా నామినేషన్ వేస్తాను. ముఖాముఖిగా, నేరుగా పోటీ ఎలా ఉంటుందో చూద్దాం' అని యోగి అన్నారు. అఖిలేష్ యాదవ్‌కు ఎదురుగా నిలబడి పోరాడే ధైర్యం లేదని, బలహీనమైన వ్యక్తి ఎప్పుడూ వెనుక నుంచే దాడి చేస్తాడని సీఎం ఎద్దేవా చేశారు.సమాజ్‌వాదీ పార్టీ మాఫియా శక్తులపై ఆధారపడి రాజకీయాలు చేస్తోందని యోగి ఆరోపించారు. గతంలో ఆ పార్టీ పాలనలో యువతకు ఉపాధి అవకాశాలను అడ్డుకున్నారని, రాష్ట్రంలో మహిళలు, వ్యాపారుల భద్రతను ప్రమాదంలోకి నెట్టారని మండిపడ్డారు. 'సమాజ్‌వాదీ పార్టీ అంటేనే గూండాయిజం, అరాచకం, అల్లర్లు, కర్ఫ్యూలకు పర్యాయపదం.పాలనలో యువతకు ఉపాధి అవకాశాలను ప్రతి మాఫియా వారి మిత్రపక్షమే, వారు ఎల్లప్పుడూ ప్రజలను మోసం చేశారు' అని విమర్శించారు. మాఫియాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరిక 'రాష్ట్రంలో నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని యోగి ఆదిత్యనాథ్ హెచ్చరించారు. 'ఎవరైనా మాఫియాగిరీకి పాల్పడాలని ప్రయత్నిస్తే, ఆ మాఫియాను మట్టిలో కలిపేయడానికి ఎక్కువ సమయం పట్టదు. కుక్క తోక ఎప్పటికీ వంకరగానే ఉన్నట్లు, ఈ గూండాలు, మాఫియాలు చట్టబద్ధంగా కఠిన చర్యలు తీసుకుంటే తప్ప మారరు. మా ప్రభుత్వం సరిగ్గా అదే చేస్తోంది. ఇప్పటికే వారి ఆగడాలను అరికట్టాము, మళ్లీ వారిపై ఉచ్చు బిగించేందుకు సిద్ధమవుతున్నాము' అని సీఎం స్పష్టం చేశారు

శరద్ పవార్, సుప్రియా సూలె.. బీజేపీలో చేరరు: సంజయ్ రౌత్



మహారాష్ట్ర: మహారాష్ట్రలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) వర్గాలు కలవవని శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ అన్నారు. ఆ రెండు వర్గాలు విలీనం అవుతాయని వస్తున్న వార్తలను ఆయన కొట్టివేశారు. ఆ వార్తలను కాల్పనిక కథగా అభివర్ణించారు. శనివారం ముంబైలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శరద్ పవార్, సుప్రియా సూలె.. బీజేపీ క్యాంపులో చేరరని స్పష్టం చేశారు. ఎన్సీపీ లీడర్లు సుప్రియా సూలె, ప్రఫుల్ పటేల్ మధ్య ఎలాంటి సమావేశం జరగలేదని తెలిపారు.'వివిధ లీడర్లు హాజరైన పార్లమెంటరీ కమిటీ సమావేశంలో విలీనం గురించి ఎలా చర్చించగలం? ఆ సమావేశం ఉదయం 11 నుంచి సాయంత్ర 5 గంటల వరకు జరుగుతుంది. అలాంటి సమావేశంలో విలీనం గురించి చర్చించడం సాధ్యమేనా? ఎన్సీపీ వర్గాల మధ్య విలీనం జరగదు గాక జరగదు. ఈ విషయాన్ని నేను వంద శాతం నమ్మకంతో చెబుతున్నా. విలీనం గురించి వస్తున్న వార్తలకు మరో రెండు రోజుల్లో తెరపడుతుంది. అమిత్ షా ఎన్సీపీ శరద్ పవార్, సుప్రియా సూలె చేరరు' అని రౌత్ వ్యాఖ్యానించారు. ఆ విలీనంపై బీజేపీ కావాలనే గందరగోళం సృష్టిస్తున్నదని సంజయ్ ఆరోపించారు.రాష్ట్రపతి, యోగి ఫోన్లు కూడా ట్యాపన ఫోన్‌ను ట్యాప్ చేస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపైనా సంజయ్ రౌత్ స్పందించారు. ప్రముఖ రాజకీయ నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలో ఎవరి ఫోన్లు ట్యాప్ చేయడం లేదని ప్రశ్నించారు. 'రాష్ట్రపతి ముర్ము, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ల ఫోన్లను కూడా ట్యాప్ చేస్తుండవచ్చు.

పాకిస్థాన్ సహజ వనరులను ఆ దేశ సైన్యం దోచుకుంటోంది.. భారత్ సంచలన ఆరోపణలు



ఐక్యరాజ్యసమితి సమావేశంలో పాకిస్థాన్‌పై భారత్ తీవ్రంగా విరుచుకుపడింది. ఆ దేశంలోని సహజ వనరులను అక్కడి సైన్యం దోచుకుంటోందని భారత రాయబారి పార్వతనేని హరీశ్ ఆరోపించారు. సహజ వనరులపై నిర్వహించిన చర్చలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చర్చలో పాల్గొన్న పాకిస్థాన్ ప్రతినిధులు.. మొదట సింధూ జలాల ఒప్పందం నిలిపివేత గురించి ప్రస్తావించారు. దీనిపై హరీశ్ ఘాటుగా స్పందించారు. రెండు దేశాలకు పరిమితమైన వివాదాలను ఈ వేదికపై చర్చించే ఆలోచన భారత్‌కు లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే పాక్ వ్యాఖ్యలకు సమాధానం ఇచ్చి తీరుతామని వెల్లడించారు. సింధూ జలాల ఒప్పందానికి సంబంధించి తమ వైఖరిలో ఎలాంటి మార్పూ ఉండదని తేల్చి చెప్పారు.సహజ వనరులను దోచుకుంటున్న పాక్..ఈ సమావేశంలో హరీశ్ సంచలన ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ సైన్యాధిపతి అసీం మునీర్ ఆ దేశ ఖనిజ సంపదను నియంత్రిస్తున్నారని ఆరోపించారు. గతంలో మునీర్ ఓ దేశాధ్యక్షుడికి ఖనిజ రాళ్లతో నిండి ఉన్న పెట్టెను ఇచ్చారని.. ఇది ఆ దేశ సైన్యం సహజ వనరులను దోచుకుంటోందనే దానికి ఆధారమని భారత రాయబారి పేర్కొన్నారు. అలాగే ఈ సంపదనంతా పాక్.. కేవలం సైనిక ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తోందని ఆయన చెప్పారు. ఆ దేశ ప్రజల కోసం సహజ వనరులను వినియోగిస్తే మంచిదని హరీశ్ అభిప్రాయపడ్డారు. అలాగే పొరుగు దేశాలను రెచ్చగొట్టడం పాక్ మానేస్తే ఇంకా మేలు జరుగుతుందని చెప్పారు. అనంతరం ప్రపంచ వనరులను ఎలా సంరక్షించాలో హరీశ్ వివరించారు.

దేశం పేదరికాన్ని జయించింది.. ఫిక్కీ వార్షిక సమావేశంలో ప్రధాని మోదీ..!



న్యూ ఢిల్లీ :భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని ప్రధాని () నరేంద్రమోదీ అన్నారు. అంతే వేగంతో పేదరికాన్ని కూడా జయించిందని చెప్పారు. ఫిక్కీ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. దేశం మరింత అభివృద్ధి చెందడానికి అవసరమైన సంస్కరణలను నిస్సందేహంగా తెలియజెప్పాలని కార్పొరేట్ సంస్థలను కోరారు. గత ప్రభుత్వం పేదరిక నిర్మూలన లో విఫలమైందని ఆయన విమర్శించారు. భారతదేశం ఒకప్పుడు బలహీనమైన ఐదు దేశాల సరసన ఉండేదని ప్రధాని మోదీ అన్నారు. గత పన్నెండేళ్లుగా దేశ ఆర్థికవ్యవస్థ పూర్తిగా మారిపోయిందని చెప్పారు. భారతదేశ పురోగతికి ప్రపంచం సాక్షిగా నిలుస్తున్నదని అన్నారు. పాత ప్రభుత్వాల విధానాలు భారతదేశ వృద్ధిని అణచివేశాయని ప్రధాని ఆరోపించారు. కాలం చెల్లిన విధానాలు దేశాభివృద్ధిని కుంటుపరిచాయని అన్నారు. గత విధానపరమైన వైఫల్యాలు దేశం వృద్ధిని నిరోధించాయని చెప్పారు.కార్పొరేట్ సంస్థలను ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. గడిచిన 13 ఏళ్లలో భారత్‌లో 50 కోట్ల మంది ప్రజలు పేదరికాన్ని అధిగమించారని చెప్పారు. ఈ విషయం తాను చెబుతున్నది కాదని, ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొనదని ఆయన తెలిపారు. వ్యాపారులను ప్రోత్సాహించేందుకు కార్పొరేట్ ట్యాక్స్‌ను 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించామన్నారు. అదేవిధంగా వ్యక్తిగత వార్షిక ఆదాయం రూ. 12 లక్షల వరకు ఉన్న వారికి పన్ను మినహాయింపు కల్పించామని చెప్పారు.'వందేళ్లుగా భారత్ ఎకానమీలో చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. లైసెన్స్ కోటా రాజ్, విఫలమైన జాతీయీకరణ.. ఇలా అనేక దశలను ఆర్థిక వ్యవస్థ దాటింది. 21వ శతాబ్దిలో ఫ్రాగిల్ ఫైవ్ జాబితాలోనూ ఉంది. అయితే ఈ వ్యవస్థ బలోపేతానికి దేశ యువత, రైతులు, శ్రామికులు అందరూ కృషి చేశారు. పారిశ్రామిక వేత్తలూ ఇందుకోసం శ్రమించారు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థ పురోగతి సాధిస్తోంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఫిక్కీ శతాబ్ది వేడుకలువచ్చే ఏడాది ఏప్రిల్ 27న ఫిక్కీ వందేళ్లు పూర్తి చేసుకోనుంది. ఈ సందర్భంగా భారత మండపంలో శతాబ్ది వేడుకలను నిర్వహించారు. ఇన్ని సంవత్సరాలూ ఫిక్కీ చేసిన కృషిని ప్రధాని మోదీ అభినందించారు. దశాబ్దాలుగా మారుతున్న కాలానికి అనుగుణంగా సర్దుకుపోతూ, భారతదేశ ఆర్థిక ప్రయాణానికి ఆ సంస్థ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. కాగా ఫిక్కీ 1927లో ప్రారంభమైంది.

అఖిలేశ్ యాదవ్ రోడ్‌షోలో విషాదం.. బుల్డోజర్ ఢీకొని బీజేపీ నేత కుమారుడి మృతి



లఖ్‌నవూ, నవంబర్ 19: ఉత్తర్‌ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ నిర్వహించిన రోడ్‌షోలో విషాద ఘటన చోటుచేసుకుంది. ర్యాలీ సందర్భంగా బుల్డోజర్ ఢీకొని స్థానిక బీజేపీ నేత ఓంకార్ సింగ్ కుమారుడు ఆర్యవర్ధన్ సింగ్ (12) మృతిచెందాడు. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసింది.గోరఖ్‌పూర్‌లోని కూఢాఘాట్ ప్రాంతంలో అఖిలేశ్ యాదవ్ రోడ్‌షో నిర్వహించారు. గోరఖ్‌పూర్ విమానాశ్రయం నుంచి చౌరీచౌరాలోని డియోకాహి వరకు ఈ రోడ్‌షో కొనసాగింది. ఈ సందర్భంగా ర్యాలీకి స్వాగతం పలికేందుకు ఓ బుల్డోజర్‌తో పూల వర్షం కురిపిస్తున్నారు. అదే సమయంలో చౌరీచౌరాలోని రాజధాని గ్రామానికి చెందిన ఆర్యవర్ధన్ సింగ్‌ను బుల్డోజర్ వెనుక నుంచి ఢీకొట్టింది. బాలుడిని బలంగా ఢీకొట్టడంతో అతడు ఎగిరి డివైడర్‌పై పడ్డాడు. ఈ ప్రమాదంలో ఆర్యవర్ధన్ సింగ్ తలకు తీవ్ర గాయాలు కావడంతో ప్రాణాలు కోల్పోయాడు. దీంతో బాలుడి కుటుంబసభ్యులు, బంధువులు, స్థానిక బీజేపీ నేతలు నిరసనకు దిగారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.విషయం తెలుసుకున్న గోరఖ్‌పూర్ రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఎమ్మెల్యే ఇంజినీర్ సర్వన్ నిషాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరోవైపు, యూపీ కేబినెట్ మంత్రి డాక్టర్ సంజయ్ నిషాద్ కూడా ఎమ్మెల్యేతో ఫోన్‌లో మాట్లాడారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ ఘటనపై అఖిలేశ్ యాదవ్ కూడా స్పందించారు. బాలుడు మృతిచెందిన విషయం తనకు తెలియదని చెప్పారు. రోడ్‌షోకు సంబంధించి అధికారులు సరైన ఏర్పాట్లు చేయలేదని ఆయన ఆరోపించారు. మరోవైపు, ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. ప్రమాదానికి కారణమైన బుల్డోజర్‌ను స్వాధీనం చేసుకున్నారు. దాని యజమానిని గుర్తించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా, ఈ ఘటన దుమారం రేపుతోంది.

రహదారుల నిర్మాణాల్లో ఎక్కడ రాజీ పడొద్దు: ఇంజినీర్లకు కేంద్రమంత్రి సూచన



హైదరాబాద్, నవంబర్19: రహదారుల నిర్మాణాల్లో నాణ్యత, భద్రత, మన్నిక విషయంలో ఎక్కడ రాజీ పడవద్దని ఇంజినీర్లను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కోరారు. కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లు, ఇంజనీర్లు పూర్తి బాధ్యత తీసుకుని సంపూర్ణంగా పూర్తి చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్‌లో 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సమావేశాన్ని కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఇంజినీర్లకు చురకలంటించారు. ఫ్లై ఓవర్ నిర్మించాల్సిన చోట నిర్మించం, అండర్‌పాస్ ఇవ్వాల్సిన చోట ఇవ్వం, జంక్షన్ల గురించి పట్టించుకోమని వారిని ఉద్దేశించి వ్యాఖ్యానిం చారు.ఆ ప్రమాదాలకు మనమే బాధ్యులమని కేంద్ర మంత్రి గడ్కరీ స్పష్టం చేశారు. దీనిపై మీలో కచ్చితంగా బాధ్యతాయుతమైన ధోరణి రావాలని అన్నారు. అయితే కొంచెం కఠినంగా మాట్లాడి ఉంటే తనను క్షమించాలని ఇంజి నీర్లను కోరారు. దేశ ప్రజల ప్రాణాలు కాపా డేందుకు ఐఆర్‌సీలోని ప్రతి ఇంజనీర్ నిబద్ధత, బాధ్యత, సహకారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ భరోసా ఇచ్చారు.

మా దేశంలో అస్థిరతకు భారత్ కుట్ర: అజిత్ డోభాల్‌పై పాకిస్థాన్ ఆరోపణలు

న్యూఢిల్లీ:భారత్ తమ దేశంలో అస్థిరతను సృష్టించేందుకు ఉగ్రవాదాన్ని ఒక విధానంగా ఉపయోగిస్తోందని పాకిస్థాన్ తీవ్ర ఆరోపణలు చేసింది. లండన్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ (ఐఐఎస్ఎస్)లో జరిగిన ఓ కార్యక్రమంలో పాకిస్థాన్ నేషనల్ కమాండ్ అథారిటీ సలహాదారు, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ మజర్ జమిల్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ 13న ఆయన చేసిన ప్రసంగానికి సంబంధించిన పూర్తి వివరాలు, రికార్డింగ్ తాజాగా బయటకు రావడంతో ఈ అంశం మరోసారి చర్చనీయాంశమైంది."దక్షిణాసియాలో అణు నిరోధకత, వ్యూహాత్మక స్థిరత్వం" అనే అంశంపై ప్రసంగించిన మజర్ జమిల్.. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్‌ను ప్రస్తావిస్తూ "డోభాల్ డాక్ట్రిన్"ను అమలు చేస్తూ పాకిస్థాన్‌ను బలహీనపరిచేందుకు భారత్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ), బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వంటి ఉగ్రవాద సంస్థలకు భారత్ మద్దతిస్తోందని ఆయన ఆరోపణలు చేశారు. 1971 బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో ముక్తి వాహినికి, 1980లలో ఎల్టీటీఈకి భారత్ మద్దతు ఇచ్చిందని, అలాగే 2001-2014 మధ్య ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ సరిహద్దులో అనేక కాన్సులేట్లను నడిపిందని ఆయన చారిత్రక ఉదాహరణలను ప్రస్తావించారు.

తమిళనాడులో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఏపీ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్



అమరావతి, నవంబర్ 19: తమిళనాడు రాజకీయాల్లో ఏపీ పార్టనర్ షిప్ సమ్మిట్ ప్రకంపనలు రేపుతోంది. సమ్మిట్ అంశమై.. ప్రభుత్వ అధినేత విజయ్, డీఎంకే అధినేత స్టాలిన్ మధ్య పొలిటికల్ వార్ కొనసాగుతోంది. తమిళనాడు రాష్ట్రంలోని పెట్టుబడుల రహస్యాలను ఏపీకి చేరవేస్తున్నారన్న ఆరోపణలతో విజయ్ ప్రభుత్వం 15 మంది ఉద్యోగులను విధుల నుంచి తొలగించింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం వేదికగా నవంబర్ 12, 13 వ తేదీల్లో 'పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్' జరిగిన విషయం తెలిసిందే. ఈ సమ్మిట్ జరిగిన కొన్ని రోజులకే నవంబర్ 2వ తేదీన డీఎంకే అధినేత స్టాలిన్.. పరిశ్రమలు తమిళనాడు నుంచి ఏపీకి వెళుతున్నాయంటూ సోషల్ మీడియాలో పెట్టారు. దీనిని సీరియస్‌గా తీసుకున్న సీఎం విజయ్.. తమిళనాడు పరిశ్రమశాఖలోని పెట్టుబడుల రహస్యాలు ఏపీకి చేరవేస్తున్నారన్న ఆరోపణలపై 15 మంది ఉద్యోగులపై వేటు వేశారు.పరిశ్రమల శాఖకు సలహాలు ఇచ్చే 'గైడెన్స్ తమిళనాడు' అనే సంస్థలోని 15 మంది ఉద్యోగులను తొలగిస్తూ తమిళనాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా.. ఉద్యోగం పోయిన 15 మందిలో.. ముగ్గురు ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డులో చేరినట్లు ప్రకటించడంతో.. ఈ వివాదం మరింత ముదురుతోంది. కాగా.. తమిళనాడులో ఏర్పాటు చేయాల్సిన దక్షిణ కొరియాకు చెందిన రెండు పరిశ్రమలు.. 1400 కోట్ల రూపాయల పెట్టుబడులతో అనంతపురంలో ఏర్పాటుచేసేందుకు ఏపీతో ఎంఓయూలు కుదుర్చుకోవడం గమనార్హం.

Printed Published and Owned by Godishala Somaiah Published from H.No 15-76 (V&M)Medipally,(Dist) Medchal Malkajgiri - 500098. Printed at Sree Sesha Sai Enterprises,Plot no 19, IDA Balanagar, Hyderabad Editor: Godishala Somaiah,email: nhnews24@gmail.com ,ph : 9912580066 RNI APTEL/2012/45237